RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెండ్డి

www.localguidenews.com

LGTV

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,297 | పేజీలు -12 | శనివారం - 21 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094



అమరావతి ఆర్థిక రీజియన్ అవకాశాల గని

- దీని పరిధిలోని 9 జిల్లాల ప్రగతికి బృహత్ ప్రణాళిక
- ఇప్పటికే రూ.4.65 లక్షల కోట్లతో పెట్టుబడులు
- నవంబరు 24 నుంచి డిసెంబర్ 18 వరకు చర్చావేదికలు
- 50 చోట్ల క్షేత్రస్థాయి బృంద పర్యటనలు

విజయవాడ బోధనాసుపత్రిలో రూ.45 కోట్లతో రోబోటిక్ సర్జరీ



ప్రతి పేదవాడి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి

రాష్ట్రాల జీడీపీ, జనాభా రెండింటినీ పరిగణనలోకి తీసుకుని పునర్విభజన చేపట్టాలి

- ★రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలి
- ★ పేదల సంక్షేమం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి నమూనా
- ★అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నాం
- ★డిసెంబర్ 7, 8, 9న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- ★ ప్రపంచస్థాయి విద్యను తెలంగాణలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది



హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ఒక్కటే ప్రాతిపదిక కాకూడదని, రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభిప్రాయపడ్డారు. కేవలం జనాభా ఆధారంగా 50 శాతం సీట్ల పెంపు చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల జీడీపీ, జనాభా రెండింటినీ పరిగణనలోకి తీసుకుని పునర్విభజన చేపట్టాలని సూచించారు. ఏబీపీ నెట్‌వర్క్ హైదరాబాద్‌లో నిర్వహించిన 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026' మీడియా కాంక్లేవ్‌లో మిగతా 2 లో



తీరం దాటిన 'అక్వాన్' తుపాను..

ఒడిశా, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- తీరం దాటే సమయంలో గంటకు 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు
- శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో భారీగా 168.75 మి.మీ వర్షపాతం నమోదు
- ముందస్తు చర్యల్లో భాగంగా పలు రైళ్లు రద్దు చేసిన ఈస్ట్ కోస్ట్ రైల్వే

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని గోపాల్‌పూర్ సమీపంలో ఈ ఉదయం 7.30 నుంచి 8.30 గంటల మధ్య తుపాను తీరాన్ని తాకినట్లు వాతావరణ శాఖ అధికారికంగా ధ్రువీకరించింది. తుపాను తీరం దాటే సమయంలో తీర ప్రాంతంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచాయని, అప్పుడప్పుడు వీటి తీవ్రత గరిష్ఠంగా 90 కిలోమీటర్ల వరకు నమోదైందని అధికారులు తెలిపారు. తీరం దాటిన మిగతా 2 లో

కేసీఆర్ నా కథలో రావణాసురుడు..

కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా లీడర్

- మాజీ సీఎం కేసీఆర్‌ను రావణాసురుడితో పోల్చిన సీఎం రేవంత్
- కేటీఆర్ ఒక మేనేజ్‌మెంట్ కోటా నాయకుడని ఘాటు విమర్శ
- తెలంగాణలో తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కేసీఆరేనని స్పష్టీకరణ
- బీజేపీకి పాత్ర లేదు, కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే ప్రధాన ప్రతిపక్షమన్న సీఎం
- తెలంగాణకు ఫుట్‌బాల్ స్టార్ రొనాల్డోను ఆహ్వానిస్తామని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై, ఆయన కుమారుడు కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను తన కథలో 'రావణాసురుడు'గా అభివర్ణించిన రేవంత్, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నాయకుడంటూ కొట్టిపారేశారు. తాజాగా జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కేసీఆరేనని, కేటీఆర్‌ను తాను అంత సీరియస్‌గా పరిగణించడం లేదని రేవంత్ స్పష్టం చేశారు. మిగతా 2 లో



ట్రంప్ కార్యవర్గం అనుమతితోనే..

చైనాకు 9 లక్షల ఏఐ చిప్‌లు

- రష్యా అణు బాంబర్ల కలకలం!
- చైనాకు ఏఐ చిప్‌లను తరలించేందుకే ఆ మహిళ జెన్సన్‌కు దగ్గరైనట్లు ఆరోపణలు
- చైనా కు దాదాపు 9లక్షల ఏఐ చిప్‌ల ఎగుమతి
- ఏఎండీ సంస్థలు 8,79,000 చిప్‌లను చైనా కంపెనీలకు అందించినట్లు డేటాలో ఉంది

నా ఎత్తు, కేటీఆర్ గడ్డం గురించేనా నీ పంచాయితీ?

.. సీఎం రేవంత్ ప్రసంగంపై భగ్గుమన్న హరీశ్

సిద్దిపేట సభలో సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యమిచ్చారన్న హరీశ్

జనం లేక ఇతర జిల్లాల నుంచి తరలించినట్లు సీపీనే స్వయంగా చెప్పారని వెల్లడి

కరవు నుంచి దృష్టి మళ్లించేందుకే సభలో సీఎం అసత్యాలు, దూషణలకు దిగారని ఆరోపణ

దేవాదుల వద్ద మోటార్లు పూర్తిస్థాయిలో ఎందుకు నడపడం లేదని ప్రశ్న

అబద్ధాల ప్రసంగాలు చేస్తున్నందుకు రేవంత్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్


సిద్దిపేట: సిద్దిపేటలో నిర్వహించిన ఇందిరమ్మ జీవిత బీమా సభ అట్టర్ ప్లాప్ కావడంతో సీఎం తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అసలు సభకు వచ్చిన పథకం గురించి మాట్లాడకుండా తన ఎత్తు, కేటీఆర్ గడ్డం వంటి వ్యక్తిగత విషయాలపై విమర్శలు చేయడానికే రేవంత్ వచ్చారా? అని ప్రశ్నించారు. సొంత జిల్లాలో జనం రాకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి జనాన్ని తరలించిన విషయాన్ని అక్కడి పోలీస్ కమిషనరే స్వయంగా చెప్పారని తెలిపారు. మిగతా 2 లో



ఎన్ఎండీసీ తరహాలో ఏపీఎండీసీని తీర్చిదిద్దాలి

ఖనిజ సంపదపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష..

- ఏపీలో రేర్ ఎర్త్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఏపీఎండీసీ ఐపీవోకు సన్నాహాలు
- ఒడిశా, ఝార్ఖండ్ బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొననున్న ఏపీఎండీసీ
- పెండింగ్ క్వారీ లీజుల పరిష్కారంతో రూ.400 కోట్ల ఆదాయం అంచనా



అమరావతి: ఏపీలో ఖనిజ సంపద సద్వినియోగం, ఆదాయార్జనపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో అరుదైన ఖనిజాల అన్వేషణ, విలువ జోడింపు కోసం ప్రత్యేకంగా 'ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' (ఏపీఆర్ఈడీసీ) ఏర్పాటుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)ను వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు ఉద్దేశించిన మిగతా 2 లో

ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్

చేయాలని లక్ష్యం


స్టాక్ మార్కెట్‌లోకి ఏపీఎండీసీ.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

రేర్ ఎర్త్ ఖనిజాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం


ఏపీఎండీసీ పరిధిలో రూ.7.8 లక్షల కోట్ల విలువైన ఖనిజాలు

ఏఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు

ఒడిశా, ఝార్ఖండ్‌లో బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొననున్న ఏపీఎండీసీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థను (ఏపీఎండీసీ) స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌ను లక్ష్యంగా నిర్దేశించి, ఐపీఓ కోసం కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఎండీసీని మిగతా 2 లో



చంద్రుడిపై బంగాళాదుంపల సాగు.. వ్యోమగాముల ఆహార భద్రతకు కీలక ముందడుగు!

- చంద్రుడి మట్టి నమూనాల్లో బంగాళాదుంపల విజయవంతమైన సాగు
- నాసా మద్దతుతో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుల కీలక ప్రయోగం
- సేంద్రియ ఎరువుతో కలిపిన మట్టిలో భూమితో సమానంగా దిగుబడి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి కంచర్ల
www.localguidenews.com

సంపాదకీయం

సైబర్ దొంగలతో జాగ్రత్త...!

చేతిలోని స్మార్ట్‌ఫోన్ ఒక్కసారిగా మోగింది. తెరపై ఒక మెసేజ్ మెరిసింది. మీ ఖాతా తాత్కాలికంగా నిలిచిపోయింది, తక్షణమే వివరాలు ధృవీకరించుకోవాలి, లేదంటే భారీ నష్టం వాటిల్లుతుందని హెచ్చరిక వచ్చింది. గుండె వేగం ఒక్కసారిగా పెరిగింది. కష్టపడి సంపాదించుకున్న సొమ్ము క్షణాల్లో ఆవిరైపోతుందనే భయం కమ్మేసింది. ఆలోచించే శక్తి కోల్పోయిన మరుక్షణం, అదృశ్య శక్తులు ఉచ్చు బిగించాయి. ఇది ఒక వ్యక్తి కథ కాదు, నేడు వేలాది ఇళ్లలో ప్రతిధ్వనిస్తున్న డిజిటల్ వ్యథ.

సైబర్ నేరాల రూపాలు..

సాంకేతికత జీవితాలను సులభతరం చేసింది. అదే స్థాయిలో నేరగాళ్లకు సరికొత్త మార్గాలను తెరిచిపెట్టింది. సైబర్ నేరగాళ్లు అత్యంత అధునాతన సాంకేతిక పద్ధతులు ఉపయోగిస్తున్నారు. కేవలం ఫోన్ కాల్స్ మాత్రమే కాకుండా, ఫిషింగ్ లింక్‌లు, మాల్వేర్ అప్లికేషన్లు, సోషల్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ద్వారా డిజిటల్ గుర్తింపు తస్కరిస్తున్నారు. దొంగలు ఎక్కడో కూర్చొని, అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ లావాదేవీలు చేస్తున్నారు. రంగురంగుల ప్రక టనలు, ఆకర్షణీయమైన బహుమతులు, ఉద్యోగ అవకాశాలు, అత్యవసర సహాయాల ముసుగులో అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. ఎవరో ఫోన్ చేసి ఉన్నత అధికారులమని పరిచయం చేసుకుంటే చాలు, గొంతులోని అధికార దర్పానికి లొంగిపోయి కీలక రహస్యాలు చెపుతున్నారు. ఆధునిక మాయాజాలంలో చిక్కు కోకుండా ఉండాలంటే అవగాహన మాత్రమే సరిపోదు, పటిష్టమైన సాంకేతిక జాగ్రత్తలు అవసరం. ఏ బ్యాంకు అధికారైనా, ప్రభుత్వ సంస్థ ప్రతినిధి అయినా సరే ఫోన్ ద్వారా పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, పిన్ నంబర్లు, యూపీఐ పిన్ నంబర్లు ఎప్పుడూ అడగరనే ప్రాథమిక సత్యం విస్మరించకూడదు. చిన్న ఫోన్ కాల్ రాగానే భయపడిపోయి అవతలి వ్యక్తి చెప్పినట్లు నడుచుకోవడం ఇంటి తాళం చెవులు దుండగుల చేతిలో పెట్టడమే.

సాంకేతిక జాగ్రత్తలు అవసరం!

తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేయడం, అపరిచితులు చెప్పే మాటలు విని ఫోన్లలో అనధికారిక అప్లికేషన్‌లు ఇన్‌స్టాల్ చేయడం ఆర్థిక ముప్పు తెస్తుంది. లావాదేవీల నిర్వహణ కోసం అధికారిక నెట్‌బ్యాంకింగ్, లేదా అధికారిక మొబైల్ అప్లికేషన్‌లు మాత్ర మే ఉపయోగించాలి. గుర్తు తెలియని వ్యక్తులతో కార్డ్ వివరాలు, సీవీవీ, వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు. ఆన్‌లైన్ మర్చంట్స్ లేదా షాట్ ఫారమ్‌లలో లింక్‌లు ఎప్పుడూ ముందుగా వెరిఫై చేసుకో వాలి. డెబిట్ లేదా క్రెడిట్ కార్డులకు సంబంధించి సెక్యూరిటీ షాట్ ఫారమ్‌ల ద్వారా తగిన ట్రాన్సాక్షన్ లిమిట్స్ సెట్ చేయడం, అవసరం లేనప్పుడు కార్డు ఫంక్షన్లు డిసేబుల్ చేయడం వంటి టెక్నికల్ ఫీచర్లు వాడాలి. ఇక ఎప్పటికప్పుడు పాస్‌వర్డ్‌లు మార్చడం, ఈ-మెయిల్స్ ద్వారా వచ్చే సెన్సిటివ్ సమాచారం సురక్షితంగా ఉంచుకోవడం చేయాలి. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ జరిగితే, గ్రహిస్తే క్షణం వృథా చేయకుండా ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు రిపోర్ట్ చేయడానికి, మొబైల్ కనెక్షన్లు వెరిఫై చేయడానికి 'సంచార్ సాథి' యాప్ ఉపయోగించి మరింత భద్రత పొందవచ్చు. ఇవి సద్వినియోగం చేసుకోవడం ద్వారా పోగొట్టుకున్న ధనం తిరిగి పొందే అవకాశం ఉంటుంది.

సైబర్ భద్రత.. సామూహిక బాధ్యత!

కుటుంబంలో పెద్దవారితో, పిల్లలతో సైబర్ మోసాల గురించి నిత్యం చర్చించాలి. డిజిటల్ అక్షరాస్యత చదువుకున్నవారికే కాదు, స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరికీ అత్యవసరం. ఏది నిజం, ఏది అబద్ధం అని టెక్నికల్ కోణంలో బేరీజు వేసుకునే విచక్షణే కాపాడుతుంది. అప్రమత్తత, సరైన టెక్నికల్ భద్రతా నియమాలు కష్టార్జితానికే కాదు, కుటుంబ పరువు ప్రతిష్టలకు రక్షణ కవచంలా నిలుస్తాయి. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి డిజిటల్ ప్రమాదాలనైనా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సత్యా సత్యాలు పరిశీలించే విజ్ఞత అలవర్చుకుందాం. సైబర్ భద్రత ప్రభుత్వం ఒక్కరి బాధ్యత కాదు, సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన సామూహిక కర్తవ్యం. అప్రమత్తంగా ఉందాం, మోసాలను తరిమికొడదాం.

అమరావతి ఆర్థిక రీజియన్ అవకాశాల గని

అమరావతి: రాష్ట్రాన్ని అమరావతి, విశాఖపట్నం, తిరుపతి పేర్లతో మూడు ఆర్థిక రీజియన్లుగా విభజించి, వాటి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా అమరావతి రీజియన్‌ను విజన్-2047లో భాగంగా రాష్ట్రానికి ఆర్థిక వనరుగా ఎలా మార్చాలో అధికారులు ప్రణాళిక రూపొందించారు. 2028 జులై కల్లా ఈ ప్రణాళికను కార్యరూపంలోకి తీసుకురానున్నారు. ఈ ప్రాంత ప్రగతికి ఉన్న అవకాశాలపై ప్రభుత్వం విస్తృత ప్రచారం కల్పిస్తోంది. దీని పరిధిలోని 9 జిల్లాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై రంగాల వారీగా చర్చించేలా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 24 నుంచి డిసెంబర్ 18 వరకు 8 చర్చావేదికలు నిర్వహించనుంది. ప్రభుత్వ, పరిశ్రమల ప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు కలిసి 50 చోట్ల పర్యటించనున్నారు.

48 ప్రాజెక్టులు పురోగతిలో..

ఈ రీజియన్‌లో రూ.4.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 48 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. రూ.1.54 లక్షల కోట్లతో ప్రధాన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. రాజధాని నిర్మాణం, అమరావతి ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లు, పోలవరం ప్రాజెక్టు, విజయవాడ మెట్రో, అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల తొలి దశలు, ఉమ్మడి సెంట్రల్ సెక్రటేరియట్, కృష్ణా నదిపై ఐకానిక్ వంతెనలు, ఎర్రుపాలెం- అమరావతి- నంబూరు రైల్వే లైన్, అంతర్జాతీయ విద్యానగరం వీటిలో ప్రధానమైనవి.

రాజధానిలో రూ.40 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులకు ఒప్పందాలు పూర్తయ్యాయి. వీటిద్వారా 70 వేల ఉద్యోగాలు రానున్నాయి. 1,289 ఎకరాల భూమిని ప్రైవేటు పెట్టుబడులకు కేటాయించారు.

అమరావతిలో 50 ఎకరాల్లో క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ 2029 నాటికి బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. 90 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో టెక్నాలజీ పార్కు రానుంది. పల్నాడులో క్వాంటమ్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ 250 ఎకరాల్లో సిద్ధమవుతోంది. ఇక్కడి నుంచి ఏటా రూ.5,000 కోట్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని అంచనా.

దేశ, విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా సమగ్ర బుద్ధిస్ట్ సర్క్యూట్‌ను అభివృద్ధి చేయబోతున్నారు. కోస్తా ప్రాంత పర్యాటకంలో భాగంగా రూ.100 కోట్లతో బీచ్ అభివృద్ధి నిధి సమకూర్చారు. 20 వేల హోటల్ గదులు నిర్మాణంలో ఉన్నాయి. సూర్యలంక- వాడరేవు- రామాపురం- చినగంజాం కోస్తా కారిడార్‌లో పర్యాటక, వాణిజ్య రంగాల విస్తృతికి అవకాశాలున్నాయి. సూర్యలంక బీచ్, ఏటిమొగ కోస్తా గ్రామం, ఏవియేషన్ మ్యూజియం అభివృద్ధి వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

రెండు నౌకాశ్రయాలతో పాటు రూ.8,000 కోట్లతో షిప్ బిల్డింగ్ క్లస్టర్ రాబోతోంది. మచిలీపట్నం పోర్టు వద్ద అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు 1,400 ఎకరాల భూమిని గుర్తించారు. రూ.96,862 కోట్లతో బీపీసీఎల్ పెట్రో కెమికల్ హబ్‌ను ఏర్పాటు చేస్తుంది.

ఈ రీజియన్‌లోని 9 జిల్లాలకు నిధులు సమీకరించడంపై ఒకే తరహాలో సమన్వయం చేయనున్నారు. పెట్టుబడులు రాబట్టడం, పోటీతత్వాన్ని పెంచడం, ఉద్యోగాల సృష్టి, సమీకృత ఎకోసిస్టమ్, ప్రాంతీయ పునరుత్తేజం, అందరికీ వృద్ధి ఫలాలు పంచడం వంటి 6 ప్రధాన లక్ష్యాలను ఎంచుకున్నారు.

అమరావతి రీజియన్ ఆర్థికాభివృద్ధికి 3 అంశాలను ప్రభుత్వం వ్యూహాత్మకమైనవిగా భావిస్తోంది.

1. రాజధాని ప్రాంతం + క్వాంటమ్ హబ్.
2. తూర్పుతీర గేట్ వే + పోర్టుల ఆధారిత అభివృద్ధి
3. ఫుడ్ బౌల్

అన్ని రంగాల్లోనూ నవనవోన్మేషంగా

అమరావతి రీజియన్‌లో ఎన్టీఆర్, కృష్ణా, పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం.. మొత్తంగా 9 జిల్లాలున్నాయి. 44,817 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 337 కి.మీ పొడవునా తీరరేఖ, 1.7 కోట్ల జనాభా దీని ప్రత్యేకతలు. ఎన్‌హెచ్-16 అందుబాటులో ఉండగా.. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు, బలమైన రైల్వే నెట్‌వర్క్, హైస్పీడ్ రైలు మార్గాలు, విమానాశ్రయాలను ప్రతిపాదించారు. జాతీయ జలరవాణాలోనూ ప్రాతినిధ్యం దక్కనుంది. అమరావతిని దక్షిణ భారత ఆర్థిక రంగానికి గేట్‌వేగా ప్రభుత్వం అభివర్ణిస్తోంది.

రాష్ట్రంలోని టాప్-8 అధికాదాయ జిల్లాల్లో 5 అమరావతి రీజియన్‌లోనివే. ఇక్కడి 9 జిల్లాల్లోనూ సగటు తలసరి ఆదాయం.. రాష్ట్ర సగటు కంటే ఎక్కువ. రాష్ట్రంలో సాగు, అనుబంధ రంగాల్లో టాప్-3లో ఉన్న ఏలూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలు ఈ పరిధిలోనివే. సేవారంగంలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి. ఈ ప్రాంతం వ్యవసాయ రంగానికి రూ.2,07,039 కోట్లు, పరిశ్రమలకు రూ.85,989 కోట్లు, సేవా రంగానికి రూ.2,20,031 కోట్ల అదనపు విలువను జోడిస్తోంది. రాష్ట్ర జనాభాలో 17%, విస్తీర్ణంలో 27%, కోస్తా తీరంలో 35%, జీఎస్‌డీపీలో 35% వాటా ఈ ప్రాంతానిదే. ప్రస్తుత లెక్కల ప్రకారం సంపద విలువ రూ.6.23 లక్షల కోట్లు.

అమరావతి కేంద్రం హైదరాబాద్‌కు 275 కి.మీ, విశాఖకు 380, కాకినాడకు 270, చెన్నైకి 450. బెంగళూరుకు 670, నాగ్‌పుర్‌కు 770 కి.మీ దూరంలో ఉంటుంది.

ప్రతి పేదవాడి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి

హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ఒక్కటే ప్రాతిపదిక కాకూడదని, రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభిప్రాయపడ్డారు. కేవలం జనాభా ఆధారంగా 50 శాతం సీట్ల పెంపు చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల జీడీపీ, జనాభా రెండింటినీ పరిగణనలోకి తీసుకుని పునర్విభజన చేపట్టాలని సూచించారు. ఏబీపీ నెట్‌వర్క్ హైదరాబాద్‌లో నిర్వహించిన 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026' మీడియా కాంక్లేవ్‌లో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. దేశాభివృద్ధిలో గతంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన నమూనా, గత నేతల దార్శనికతను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రతి పేదవాడి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అని మహాత్మా గాంధీ గారు, జవహర్‌లాల్ నెహ్రూ గారు విశ్వసించారని గుర్తుచేశారు. నెహ్రూ విద్య, సాగునీటి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక విద్యాసంస్థలు, నీటిపారుదల ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని తెలిపారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, సరళీకృత ఆర్థిక విధానాలను మన్మోహన్ సింగ్ గారు కొనసాగించిన తీరును ప్రస్తావిస్తూ, పేదల సంక్షేమం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి నమూనా అని పేర్కొన్నారు. తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలనే లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి గారు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న తన దార్శనికతను వెల్లడించారు.

గడిచిన మూడేళ్లలో 65 శాతం కార్యక్రమాలను అమలు చేశామని, మిగిలిన వాటిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఆహ్వానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టామని ముఖ్యమంత్రి గారు తెలిపారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లోనే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెరిగిందని వివరించారు. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ కళాశాలలు దూరంగా ఉండటంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్న పరిస్థితిని అధిగమించేందుకు ఇంటర్మీడియట్ విద్యను స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆనంద్ మహీంద్రా గారి ఛైర్మన్‌షిప్‌లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, పాతకాలపు కోర్సులకు స్వస్తి పలికి ఐటీఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) అభివృద్ధి చేస్తున్నామని ప్రస్తావించారు. ప్రపంచస్థాయి విద్యను తెలంగాణలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి గారు తెలిపారు. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయని వెల్లడించారు. విద్యతో పాటు క్రీడారంగ అభివృద్ధికి, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇస్తోందని, ఇందులో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఇప్పటికే ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని తెలంగాణకు తీసుకువచ్చామని, పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డోను కూడా రాష్ట్రానికి ఆహ్వానించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మెస్సీ తన అభిమాన క్రీడాకారుడని, గతంలో అర్జెంటీనా దిగ్గజం డిగో మారడోనా కూడా తన అభిమాన ఆటగాడని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

కేసీఆర్ నా కథలో రావణాసురుడు.. కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా లీడర్: సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై, ఆయన కుమారుడు కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను తన కథలో 'రావణాసురుడు'గా అభివర్ణించిన రేవంత్, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నాయకుడంటూ కొట్టిపారేశారు. తాజాగా జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కేసీఆరేనని, కేటీఆర్‌ను తాను అంత సీరియస్‌గా పరిగణించడం లేదని రేవంత్ స్పష్టం చేశారు. 'కేటీఆర్ ఒక మేనేజ్‌మెంట్ కోటా నాయకుడు. తండ్రి అండతోనే ఆయన లీడర్ అయ్యారు.

బీఆర్ఎస్ పార్టీకి అధ్యక్షుడు కేసీఆర్ కాబట్టి, ఆయన్నే నేను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తాను" అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేసిన రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం తలుచుకుంటే ఆ పార్టీని ఎప్పుడో ఖతం చేసేదని, కానీ ప్రతిపక్షంగా ఉండాలనే ఉద్దేశంతోనే దాన్ని కొనసాగనిస్తున్నామని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి ఎలాంటి ముఖ్య పాత్ర లేదని, కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే ప్రధాన శత్రువని ఆయన పేర్కొన్నారు. బీజేపీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతోందని ఆరోపించారు. ఇదే కార్యక్రమంలో, గతంలో ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ హైదరాబాద్ వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, త్వరలో క్రిస్టియానో రొనాల్డోను తెలంగాణకు ఆహ్వానించే ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ అప్పులు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, లోక్‌సభ సీట్ల పునర్విభజన వంటి అంశాలను ప్రస్తావిస్తూనే, రాష్ట్రంలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' గురించి కూడా మాట్లాడారు.

ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని లక్ష్యం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థను (ఏపీఎండీసీ) స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌ను లక్ష్యంగా నిర్దేశించి, ఐపీఓ కోసం కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఎండీసీని దేశంలోనే అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. మైనింగ్ శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం, ఖనిజ వనరులను కేవలం ఆదాయార్జనగా కాకుండా భవిష్యత్ ఆస్తిగా చూడాలని సూచించారు. సమీక్షలో భాగంగా రాష్ట్రంలో లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల అన్వేషణ, నిర్వహణ కోసం ప్రత్యేకంగా 'ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. విదేశాల్లో సైతం మైనింగ్ ఆస్తుల కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీఎండీసీ పరిధిలోని ఖనిజ వనరుల విలువ సుమారు రూ.7.8 లక్షల కోట్లుగా, సంస్థ ఈక్విటీ విలువ రూ.86,290 కోట్లుగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు, రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేసేందుకు ఒడిశా, ఝార్ఖండ్‌లలోని మూడు బొగ్గు బ్లాకుల వేలంలో ఏపీఎండీసీ పాల్గొంటోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ బ్లాకుల్లో 1,774 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏఐ, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీతో 582 ఖనిజ సంభావ్య ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న 6,500 క్వారీ లీజు దరఖాస్తులు, 223 రెన్యువల్స్‌ను పరిష్కరించేందుకు గడువు పొడిగించాలని సీఎం ప్రతిపాదించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి సుమారు రూ.400 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

చంద్రుడిపై బంగాళాదుంపల సాగు..
వ్యోమగాముల ఆహార భద్రతకు కీలక ముందడుగు!

ఢిల్లీ: మానవుడు చంద్రుడిపై స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే దిశగా జరుగుతున్న పరిశోధనల్లో మరో కీలక ముందడుగు పడింది. చంద్రుడి ఉపరితలంపై ఉండే మట్టిని పోలిన పదార్థంలో బంగాళాదుంపలను విజయవంతంగా పండించి శాస్త్రవేత్తలు చరిత్ర సృష్టించారు. భవిష్యత్తులో చంద్రుడిపైకి వెళ్లే వ్యోమగాములకు అక్కడే ఆహారాన్ని ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రయోగం మార్గం సుగమం చేస్తోంది. నాసా మద్దతుతో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు జరిపిన ఈ అధ్యయనం వివరాలు 'ఎన్‌పీజే మైక్రోగ్రావిటీ' అనే సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధకులు 'మోడోక్' అనే బంగాళాదుంప రకాన్ని ఎంచుకుని, చంద్రుడిపై ఉండే మట్టిని పోలిన ఐదు రకాల నమూనాల్లో ప్రయోగాలు జరిపారు. చంద్రుడి మట్టిలో మొక్కల పెరుగుదలకు అవసరమైన నత్రజని, సేంద్రియ పదార్థాలు ఉండవు. దీంతో కేవలం ఆ మట్టి నమూనాల్లో మొక్కలు నాటగా వేర్లు కానీ, దుంపలు కానీ ఏర్పడలేదు.

అయితే, ఈ మట్టి నమూనాలకు వానపాముల ద్వారా తయారైన సేంద్రియ ఎరువును (వర్మీకంపోస్ట్) కలిపినప్పుడు ఫలితాల్లో అద్భుతమైన మార్పు కనిపించింది. కేవలం 5% సేంద్రియ ఎరువు కలిపినా మొక్కలు వేర్లు తొడగడం, దుంపలు ఏర్పడటం ప్రారంభించాయి. ఇక 30% ఎరువు కలిపిన మట్టిలో పండిన పంట, భూమిపై ఒరెగాన్ బంగాళాదుంపల సాగు ప్రాంతంలోని మట్టిలో పండిన పంటతో సమానమైన దిగుబడిని ఇవ్వడం విశేషం. ప్రధాన పరిశోధకుడు ఐమెరిక్ గోయర్ మాట్లాడుతూ.. "చంద్రుడి మట్టిలో నత్రజని అస్సలు ఉండదు, కాట్టి దానికి పోషకాలు జోడించకుండా ఏ పంటా పండదు" అని వివరించారు. ఈ ప్రయోగంలో పండిన బంగాళాదుంపలను విశ్లేషించగా, వాటిలో పోషక విలువలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తేలింది. అయితే, కొన్ని నమూనాలలో భార లోహాల శాతం స్వల్పంగా పెరిగినట్లు గుర్తించారు. దీనిపై మరింత లోతైన అధ్యయనం అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు. నాసా చేపట్టిన 'ఆర్టెమిస్' కార్యక్రమం కింద చంద్రుడిపై మానవుల స్థిర నివాసాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యానికి ఈ పరిశోధన ఎంతో కీలకం. భూమి నుంచి ఆహారాన్ని పంపించడం అత్యంత ఖర్చుతో కూడుకున్న పని. దీనికి బదులుగా చంద్రుడిపైనే ఆహారాన్ని పండించుకోగలిగితే అంతరిక్ష యాత్రల భారం గణనీయంగా తగ్గుతుంది. తక్కువ ప్రదేశంలో ఎక్కువ కేలరీలు, పొటాషియం, విటమిన్-సి వంటి పోషకాలను అందించే బంగాళాదుంపలు అంతరిక్ష వ్యవసాయానికి అత్యంత అనువైనవిగా భావిస్తున్నారు. ఈ ప్రయోగాలను ప్రస్తుతం భూమిపై గ్రీన్‌హౌస్‌లో, చిన్న కుండీలలో నిర్వహించారని, భవిష్యత్తులో పెద్ద కంటైనర్లలో ప్రయోగాలు చేసి వాస్తవ పరిస్థితుల్లో సాగు సాధ్యమవుతుందో లేదో నిర్ధారించాల్సి ఉందని పరిశోధకులు పేర్కొన్నారు.

ట్రంప్ కార్యవర్గం అనుమతితోనే..
చైనాకు 9 లక్షల ఏఐ చిప్‌లు

ఢిల్లీ: చైనా గూఢచారితో ఎన్విడియా మాజీ సీఈఓ జెన్సన్ హువాంగ్ సన్నిహిత బంధం వ్యవహారం టెక్ ప్రపంచంలో తీవ్ర దుమారం రేపింది. చైనాకు ఏఐ చిప్‌లను తరలించేందుకే ఆ మహిళ జెన్సన్‌కు దగ్గరైనట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ తాజాగా ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ట్రంప్ కార్యవర్గం అనుమతితో అమెరికా కంపెనీల నుంచి చైనా కు దాదాపు 9లక్షల ఏఐ చిప్‌ల ఎగుమతి జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు యూఎస్ హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ విడుదల చేసిన లైసెన్సింగ్ డేటాలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. 2025 డిసెంబరు నుంచి 2026 మే నెల మధ్య ఎన్విడియా , ఏఎండీ సంస్థలు 8,79,000 చిప్‌లను చైనా కంపెనీలకు అందించినట్లు డేటాలో ఉంది. దీనికి అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖ అనుమతి కూడా ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. ఇందులో అలీబాబాకు 75వేలు, టెన్సెంట్‌కు 1.5లక్షలు, బైదూకు 43వేలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ బీవైడీకి 4వేల ఏఐ చిప్‌లు అందినట్లు కమిటీ వెల్లడించింది. ఈ నాలుగు కంపెనీలకూ చైనా మిలిటరీతో సంబంధాలున్నట్లు పెంటగాన్ జాబితాలో ఉండటం గమనార్హం.

రష్యా అణు బాంబర్ల కలకలం!

ఈ ఆరు నెలల కాలంలో దాదాపు 34 లక్షల ఏఐ చిప్‌లను చైనాకు ఎగుమతి చేసేందుకు ఆయా కంపెనీలు వాణిజ్య శాఖ అనుమతి కోరినట్లు డేటాలో వెల్లడైంది. అయితే, ఇందులో మొత్తం ఎన్నింటికి లైసెన్స్‌లు జారీ చేశారన్న వివరాలు మాత్రం స్పష్టంగా తెలియరాలేదు. ఎన్విడియా హెచ్200 ప్రాసెసర్లు, ఏఎండీ వీ×325శ వంటి చిప్ మోడళ్లను ఎగుమతి చేసేందుకు అనుమతి లభించినట్లు కమిటీ తమ డేటాలో పేర్కొంది. అయితే, అమె

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్ళి

ఈ నెల 21న స్టేట్ అవార్డు అందుకోనున్న కంది భజరంగ్ ప్రసాద్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండకు చెందిన కంది భజరంగ్ ప్రసాద్ రాష్ట్ర ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో ఆయన అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించనున్న టీఎస్‌పీజేఏ బెస్ట్ ఫోటో జర్నలిస్ట్--2026 అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఏ. గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్. హరి ఒక ప్రకటనలో తెలిపారు.

జల దోపిడీని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది

పల్నాడు వాటర్ గ్రిడ్ పేరుతో సాగర్ జలాల తరలింపు.. ప్రభుత్వం స్పందించాలి.

సి పి ఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : పల్నాడు వాటర్ గ్రిడ్ పేరుతో నాగార్జునసాగర్ విజయపురి వద్ద, పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న జలాల తరలింపు వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. ఈ అంశంపై ఆయన నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తాగునీటి అవసరాల పేరుతో జలదోపిడీకి తెరలేపుతూ రహస్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గత ఎనిమిది నెలలుగా ఈ పనులు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం, విషయం తెలిసిన తర్వాత కూడా కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని, ఈ జలదోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల విషయంలో విభజన చట్టాన్ని అమలు చేసి తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను తేల్చాలని కోరారు. తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు, ఎంపీలు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.'నీళ్లు, నిధులు, నియామకాల' నినాదంతో సాధించుకున్న తెలంగాణలో జలదోపిడీని సహించేది లేదని, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎనిమిది నెలలుగా పనులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.వీర్లపాలెంలో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి, పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం అమానుషమని మండిపడ్డారు. గిరిజన, దళిత వర్గాలు నివసించే ప్రాంతాల సమీపంలో కాలుష్యకారక పరిశ్రమలను ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వీర్లపాలెంలో ఇథనాల్ పేరుతో నిర్మిస్తున్న పరిశ్రమను వెంటనే నిలిపివేసి, ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల జీవనహక్కులు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు.

నవంబర్ 22న స్వేరో పండుగకు తరలిరండి

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి...కన్వీనర్ మంద శ్యామ్ పిలుపు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్20(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నవంబర్ 22వ తేదీన స్వేరో ఆత్మీయ సమ్మేళనం-స్వేరో పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ మంద శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక విద్యార్థికి మంచి విద్య అందిస్తే ఒక కుటుంబం బాగుపడుతుంది. ఒక తరం విద్యావంతమైతే సమాజం మారుతుందని అనే లక్ష్యంతో స్వేరోస్ ముందుకు సాగుతున్నారని తెలిపారు.స్వేరోస్ ప్రధాన ఎజెండా అయిన అక్షరం -- ఆర్థికం -- ఆరోగ్యం -- ఆత్మగౌరవం.అనే నాలుగు అంశాల ఆధారంగా సమాజంలో విద్యా చైతన్యం, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య అవగాహన, ఆత్మగౌరవ భావనలను పెంపొందించడమే స్వేరోస్ ఆశయమని పేర్కొన్నారు.గతంలో స్వేరోస్ ఉద్యమంలో భాగస్వాములైన పాత స్వేరోలు, ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న స్వేరో నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సమ్మేళనం ద్వారా విద్య ప్రాధాన్యతను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు సామాజిక చైతన్యాన్ని బలోపేతం చేయడం, ఆత్మగౌరవం, క్రమశిక్షణ, సమానత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ముఖ్యంగా బాలికలకు సమాన అవకాశాలు కల్పించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం తమ లక్ష్యమని వివరించారు. కేవలం విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలోకి స్వేరో స్ పేరు వెళ్లే విధంగా ఉన్నతమైన కార్యక్రమాలు చేశారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పాత స్వేరోలు, కొత్త స్వేరో నాయకులు, స్వేరో అభిమానులు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు, విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సమేతంగా నవంబర్ 22న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంద శ్యామ్ విజ్ఞప్తి చేశారు.మన ఐక్యతను చాటుదాం -- మన విద్యా ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం -- భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిద్దాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొల్లె మధుకర్, స్వేరో నాయకులు మారపల్లి మనోజ్, స్వేరోస్ జిల్లా నాయకులు చాతల్లా వేణుగోపాల్, రాజేశ్వరి సోషల్ మీడియా ఇన్‌చార్జి తెల్లూరి సురేష్, మాజీ భద్రాద్రి జోనల్ అధ్యక్షులు ఒంటెరు చక్రి, క్విట్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోకిల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా భరోసాపై కరపత్రాల ఆవిష్కరణ



మిడ్జిల్ నవంబర్ 20(లోకల్ గైడ్) : ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా భరోసా పథకం ముఖ్య ఉద్దేశమని పెద్దగుండ్ల తండా సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుండ్ల తండా, మర్లబాయి తండాలలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా భరోసా పథకానికి సంబంధించిన కరపత్రాలను సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అర్హులైన వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అర్హత ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని అర్హులైన కుటుంబాలకు ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించేందుకు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకం ప్రయోజనాలు, దరఖాస్తు ప్రక్రియ, అర్హత వివరాలను ప్రజలకు వివరించి, అర్హులెవరూ అవకాశం కోల్పోకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్‌వాడీ టీచర్ మాధవి, వార్డు సభ్యులు ఉన్ని, నాయకులు లక్ష్మణ్ నాయక్, మత్రు నాయక్, దీప్లా నాయక్, గోప్యా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ ప్లాజాలో ఘనంగా వింటర్ ఉత్సవ మేళా--2026 ప్రారంభం

ఈజిప్ట్ ప్రాచీన కట్టడాల థీమ్‌తో ప్రత్యేక ఆకర్షణ

16 అమ్యూజ్‌మెంట్ రైడ్స్, 200కు పైగా స్టాళ్లు..

అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు

కుటుంబ సమేతంగా సందర్శకులకు వినోదం, షాపింగ్, రుచికరమైన ఆహారం

బినగరవాసులు కుటుంబ సమేతంగా పీపుల్స్ ప్లాజాను సందర్శించి వింటర్ ఉత్సవ మేళాలోని ప్రత్యేక ఆకర్షణలను తిలకించి ఆనందించాలని నిర్వాహకుడు సయ్యద్ మోయిన్ అలీ కోరారు.



కుత్బుల్లాపూర్ నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగరంలోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో నిర్వాహకుడు సయ్యద్ మోయిన్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లివింటర్ ఉత్సవ మేళా--2026లి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రత్యేకంగా ఈజిప్ట్ థీమ్‌తో రూపొందించారు. సుమారు 500 సంవత్సరాల క్రితం నాటి ఈజిప్ట్ నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రత్యేక కట్టడాలు, ఆకర్షణీయమైన అలంకరణలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ ఉత్సవ మేళాలో చిన్నారులు, యువత, పెద్దలు ఆనందించేలా 16 అమ్యూజ్‌మెంట్ రైడ్స్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 200కు పైగా స్టాళ్లతో వివిధ రకాల ఉత్పత్తులు, షాపింగ్ వస్తువులు అందుబాటులో ఉంచారు. అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు, ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు, వినోద కార్యక్రమాలు ఈ మేళాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఒకే టికెట్‌తో మూడు ప్రధాన ఆకర్షణలను ఆస్వాదించే అవకాశం కల్పించడం ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకతగా నిర్వాహకులు తెలిపారు. షాపింగ్‌తో పాటు కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడిపేందుకు అవసరమైన వినోద సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆహార ప్రియుల కోసం వెజ్, నాన్‌వెజ్ వంటకాలు, ఐస్‌క్రీములు, కూల్‌డ్రింక్స్, క్యాండీ బార్స్ తదితర రుచికరమైన ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరికీ నచ్చే విధంగా ఈ మేళాను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.లివింటర్ ఉత్సవ మేళా ప్రతిరోజూ సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. 2027 జనవరి చివరి వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగనుంది.లి నగరవాసులు కుటుంబ సమేతంగా పీపుల్స్ ప్లాజాను సందర్శించి వింటర్ ఉత్సవ మేళాలోని ప్రత్యేక ఆకర్షణలను తిలకించి ఆనందించాలని నిర్వాహకుడు సయ్యద్ మోయిన్ అలీ కోరారు. +91 86868 64772

రెడ్‌క్రాస్ సేవలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

యువతను మానవతా సేవల్లో పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం

--కార్యనిర్వాహక కమిటీ సభ్యులు...వెల్లడి







హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్20(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్ర శాఖగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ఎం. రమేష్, కె. ప్రసాద్ రావు పేర్కొన్నారు.రెడ్‌క్రాస్ సంస్థ కేవలం రక్తదాన కార్యక్రమాలకే పరిమితం కాకుండా, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, తలసేమియా బాధితులకు అండగా నిలవడం,యువతలో సేవాభావాన్ని పెంపొందించడం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక రంగాల్లో మరింత చురుకైన పాత్ర పోషించేలా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా పాలక మండళ్ల సహకారంతో రెడ్‌క్రాస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, యువజన సంఘాల సమన్వయంతో సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని వెల్లడించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, సామాజిక సేవకులను పెద్ద సంఖ్యలో రెడ్‌క్రాస్ సేవల్లో భాగస్వాములను చేయడం ద్వారా నషా ముక్త్ భారత్, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాలతో పాటు రక్తదానం, ఆరోగ్య అవగాహన, విపత్తుల నిర్వహణ వంటి సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను మరింత క్రియాశీలం చేసి, విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రెడ్‌క్రాస్ సంస్థ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పారదర్శకత, జవాబుదారీతనం, సమన్వయం, సేవా స్ఫూర్తికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి జిల్లాలో పటిష్టమైన సేవా వ్యవస్థను నిర్మించడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు. రక్తదాతల సంఖ్యను పెంచడంతో పాటు అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించే వ్యవస్థను బలోపేతం చేయడం, ఆరోగ్య శిబిరాలు, వైద్య సేవలు, విపత్తు సహాయక కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ప్రభుత్వ సహకారం, జిల్లా పాలక మండళ్ల భాగస్వామ్యం, ప్రజల ఆదరణతో రెడ్‌క్రాస్ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు కృషి చేస్తామని, సమిష్టి కృషితో తెలంగాణ రాష్ట్రాన్ని మానవతా సేవల్లో దేశానికే ఆదర్శంగా నిలుపుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. మానవతా సేవే మన ధ్యేయం--ప్రాణాలను కాపాడటమే మన లక్ష్యం" అనే రెడ్‌క్రాస్ ఆశయాన్ని ప్రతి ఒక్కరిలోకి తీసుకెళ్లి, సేవే పరమావధిగా ముందుకు సాగుతామని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పునరుద్ఘాటించారు. ఇ.వి. శ్రీనివాస్ రావు, (హనుమకొండ) ఎం. రమేష్, (మేడ్చల్) కె. ప్రసాద్ రావు (ములుగు) రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-తెలంగాణ.

మిడ్జిల్‌లో శాఖాహార ర్యాలీ.. ధ్యాన కేంద్రం ప్రారంభం!

శాఖాహారంతో సంపూర్ణ ఆరోగ్యం.. ధ్యానంతో మానసిక ప్రశాంతత -- ప్రముఖుల పిలుపు



మిడ్జిల్ నవంబర్ 20(లోకల్ గైడ్) : శాఖాహారం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ, ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం మిడ్జిల్ పట్టణంలో శాఖాహార ర్యాలీ నిర్వహించారు. అనంతరం లలిత--లాలు దంపతుల స్వగృహంలో నూతన ధ్యాన కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ రత్న మారం శివప్రసాద్,ధ్యాన--శాకాహార ప్రచార నిర్వాహకులు బంగ్లా ఆంజనేయ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శాఖాహారాన్ని అలవర్చుకోవాలని, ఆరోగ్యానికి హానికరమని భావించే ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. నిత్యజీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని తెలిపారు.మహాత్మా గాంధీ, గౌతమ బుద్ధుడు, బ్రహ్మర్షి పత్రీజీ బోధించిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. జీవహింస మహాపాపమని, ప్రతి జీవిపై కరుణ చూపడం మానవ ధర్మమని పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులు బోధించిన అహింసా భావనను ఆచరిస్తూ ప్రకృతి అనుకూలమైన శాఖాహార జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం శాఖాహార ప్రాముఖ్యతను తెలియజేసే వివిధ సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. శాఖాహారం తీసుకోవాలి.. జీవహింసను విడనాడాలి.. ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మారం శివప్రసాద్, బంగ్లా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. మానవ శరీర నిర్మాణం, దంతాల స్వభావం, జీర్ణవ్యవస్థ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పిరమిడ్ ధ్యాన కేంద్రాల్లో ధ్యానం చేయడం ద్వారా సాధకులకు ఆధ్యాత్మిక అనుభూతి, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఎదురవుతున్న ఒత్తిడి, ఆందోళనలను అధిగమించేందుకు ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.మిడ్జిల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ధ్యాన కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం, మానసిక ప్రశాంతతను పొందుతూ ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, పద్మ, కృష్ణ, వీరన్న, ప్రవీణ్, శైలజ, జ్ఞానేశ్వరి, అనిత, రవీందర్, మధుసూదన్ రెడ్డి, సుభాష్, జైపాల్ రెడ్డి, నాగరాజు, శోభ, వనజ, శివాజీ, రవిభాస్కర్, శ్రీనివాస్, నీలమ్మ, యాదయ్య, శోభిత తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభం

ఆకుతోటపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా శ్రీకారం

మండలంలో 4,668 కుటుంబాలు..

5,285 ఆహార భద్రత కార్డుల గుర్తింపు

నాలుగు వారాల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారుల లక్ష్యం





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 20 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆమనగల్లు మండలంలో శుక్రవారం పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారు శ్రీమతి శ్రీపతి అండాలు (భర్త జంగారెడ్డి) వివరాలను నమోదు చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆమనగల్లు మండలంలో మొత్తం 4,668 కుటుంబాలు ఉండగా, 5,285 ఆహార భద్రత కార్డులు ఉన్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆకుతోటపల్లి గ్రామంలో ఉన్న 847 ఆహార భద్రత కార్డుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వయస్సు పరిధిలోని లబ్ధిదారుల వివరాలను ఆధార్, ఆహార భద్రత కార్డుల ఆధారంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు నిర్ధారణ సందేశం పంపబడుతుందని, అవసరమైన చోట ఓటీపీ ద్వారా వివరాలను ధృవీకరిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆకుతోటపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని తదుపరి దశలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా నమోదు షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేస్తామని, రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేస్తామని వివరించారు. ఈ నమోదు ప్రక్రియను సుమారు నాలుగు వారాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రజలు ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, మొబైల్ నంబర్ వివరాలతో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శోభారాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎంపీడీవో జి. జయరామ్ విజయ్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అభిషేక్, మండల అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా - పేదలకు ధీమా : పురచైర్ పర్సన్ పావని




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 20 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సిద్దిపేటలో శ్రీకారం చుట్టారు పేద కుటుంబాల వారికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం ఈ పథకం ప్రధానోద్దేశ్యం ఈనెల 19 నుండి డిసెంబర్ 18 వరకు నెల రోజులపాటు నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. దానిలో భాగంగానే చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు శివాజీ నగర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఈ పథకం ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జీలు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి బీమా నమోదు చేయించే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమా పథకం ధీమా కల్పించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వకారణమని, ఆత్మసంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదు కోసం రేషన్ కార్డు, అందులోని కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో సంబంధిత వార్డు ఇన్ చార్జిని సంప్రదించాలని, దరఖాస్తు నమోదు అనంతరం ఇచ్చే ఐడీ నంబర్ ను భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, షేక్ నవీబీ, జానీ బాబా, నాయకులు దేప రమ్య రాజు, సురుకంటి బాలకృష్ణారెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్ స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు అధికారి రామ్ నారాయణమూర్తి, జవాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. శివాజీ నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పథకంలో నమోదు చేసుకున్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా.. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం గొప్ప సంక్షేమ కార్యక్రమం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

బయ్యాన్నగూడెంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



పెనుబల్లి, నవంబర్ 20: లోకల్ గైడ్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినంద నీయమని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండలం బయ్యాన్నగూడెం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ రూ.5 లక్షల కుటుంబ బీమా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబ సభ్యుల మరణం వంటి విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తుందని, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భాల్లో ఆ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. నవంబర్ 19, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నమోదు కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను సిద్ధం చేసుకుని సంబంధిత అధికారుల

హరిహర పుత్ర అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 20 (లోకల్ గైడ్) :చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు శుక్రవారం స్వర్గీయ మన్నే మాధవరెడ్డి, స్వర్గీయ పాటి సత్యనారాయణ రెడ్డి, స్వర్గీయ పాటి అరుణ జ్ఞాపకార్థం మన్నే కృష్ణారెడ్డి, లాస్య దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, తాము కోరుకున్న కోరికలు నెరవేర్చే విధంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, మాజీ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్ స్వామి, ఉప్పు ఆంజనేయులు, తాడూరు పరమేష్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, మలిగే శ్రీను గురుస్వామి, చింతల సుధాకర్ రెడ్డి స్వామి, గుండెబోయిన అంజయ్య గురుస్వామి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కన్నె స్వామి, బండమీది మల్లేష్ కన్నె స్వామి, సుక్క సుదర్శన్, స్వామి, పస్తం చిన్ని కృష్ణ స్వామి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్ చెల్లించాలి : పీఆర్టీయూ



కృష్ణ లోకల్ గైడ్ నవంబర్ 20 : డియస్సి 2024 ఉపాధ్యాయుల వార్షిక ఇంక్రిమెంట్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కృష్ణ మండల విద్యాశాఖ అధి కారి నిజాముద్దీన్ కు పి ఆర్ టియు టి ఏస్ మండల శాఖ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా మండల అధ్యక్షుడు దండు శేఖర్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న 2024 ఉపాధ్యాయులకు నిలిచిపోయిన వార్షిక ఇంక్రిమెంట్ ను ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులను అనుసరించి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు అందుకున్న 22 మంది ఉపాధ్యాయులకు సంబం ధించి గత నెల నిలిచిపో యిన వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు కోసం, విద్యా, విద్యార్థుల మౌలిక వసతు లు నిరంతరం పోరాడుతా మని అన్నారు.వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయడంతో పాటు,గత నెలకు సంబంధించిన ఏరియర్స్‌ను కూడా వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు.దీనిపై సంబంధిత అధికారులు సానుకూలం గా స్పందిస్తూ,వెంటనే తగిన చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న ఏరియ ర్స్‌ను జమ చేస్తామని,ఈ నెల నుంచే వార్షిక ఇంక్రి మెంట్‌తో కూడిన జీతం అందేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో ప్రధా న కార్యదర్శి అనిల్ కుమా ర్, గౌరవ అధ్యక్షులు ఎన్. శివరాజ్,రాష్ట్ర జిల్లా, మండల కార్యవర్గ సభ్యు లు యం ఆర్ అజయ్ తిరుమలరావు,శ్రీనివాసులు,చంద్రశేఖర్,అర్జున్,రామకృష్ణ,రాజన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం టెక్నాలజీపై గీతంలో ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం

భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం, జాతీయ క్వాంటం మిషన్ సహకారంతో నిర్వహణ




పటాన్ చేరు, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీలపై అధ్యాపకులకు సైద్ధాంతిక అవగాహన కల్పించడంతో పాటు, పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ) నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం, జాతీయ క్వాంటం మిషన్, క్వాంటం సెంటర్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఎస్ఈ), కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ అండ్ డీఎస్) విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ ఎఫ్‌డీపీలో క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం అల్గారిథమ్స్, క్వాంటం ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, క్రిప్టోగ్రఫీ, ఎర్రర్ కరెక్షన్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా క్విస్కిట్ (విస్కిట్) సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి క్వాంటం టెక్నాలజీలను ఆచరణాత్మకంగా ఎలా వినియోగించాలో వివరించనున్నారు. నిపుణుల ఉపన్యాసాలు, ముఖాముఖి చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు, ప్రాక్టికల్ సెషన్ల ద్వారా అధ్యాపకులకు సిద్ధాంతపరమైన పరిజ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవాన్ని అందించనున్నారు. అంతర్‌విభాగ పరిశోధనలు, విద్యా సంస్థల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం కూడా ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమంలో ఐసీటీఎస్-టీఐఎఫ్ఆర్ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ జైకుమార్ రాధాకృష్ణన్, ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ వెంకట వివేక్ కుమార్ కొప్పుల, కెనడాలోని వాటర్లూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ అశ్విన్ నాయక్, హైదరాబాద్ బిట్స్ పిలానీకి చెందిన ప్రొఫెసర్ తులసి మోహన్ మొల్లి, డాక్టర్ టిఎస్ఎల్. రాధిక, విప్రోకు చెందిన కెఎస్ వి.అనురాగ్ తదితర ప్రముఖ నిపుణులు పాల్గొని తమ అనుభవాలను, పరిశోధనా అంశాలను వివరించనున్నారు. మరిన్ని వివరాలు, ఇతర సమాచారం కోసం ఎఫ్‌డీపీ సమన్వయకర్త డాక్టర్ ఎల్. శ్రీనివాస చక్రవర్తిని 9866656855 నంబర్‌లో లేదా నఋుత్‌బఎిషవత్‌వతీఏస్త్రఋఎ.వఎబ ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

చందానగర్‌లో పాఠశాల భవనం అద్దెకు తీసుకుని యజమానికి రూ.31.60 లక్షల బకాయిలు

చీటింగ్ కేసులో నిందితుడు బురుగు ఉదయ్ కుమార్ రెడ్డి అరెస్ట్
జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు



శేరిలింగంపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భవనాన్ని అద్దెకు తీసుకుని పాఠశాల నిర్వహణ పేరుతో భవన యజమానిని మోసం చేసిన కేసులో నిందితుడు బురుగు ఉదయ్ కుమార్ రెడ్డిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..చందానగర్‌లోని ఇందిరానగర్, విద్యార్థి నర్సింగ్ హోమ్ లేన్‌లో ఉన్న ఇంటి నంబర్ 6-66, రామ్స్ నిలయం భవన యజమాని కోట కృష్ణారెడ్డి తన భవనానికి అద్దెకు ఇవ్వడానికి బోర్డు ఏర్పాటు చేశారు. దీనిని చూసిన బురుగు ఉదయ్ కుమార్ రెడ్డి పాఠశాల నిర్వహణ కోసం భవనాన్ని అద్దెకు ఇవ్వాలని యజమానిని సంప్రదించాడు. ఈ క్రమంలో 2023 నవంబర్ 17న 12 సంవత్సరాల కాలపరిమితితో అద్దె ఒప్పందం చేసుకున్నాడు. ఆరు నెలల అద్దెకు సమానంగా రూ.24 లక్షలను అడ్వాన్స్‌గా చెల్లించి, 2024 ఫిబ్రవరి నుంచి భవనంలో పాఠశాల నిర్వహణ ప్రారంభించాడు. నెలకు రూ.4 లక్షల అద్దె చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నప్పటికీ, మొదట కొన్ని నెలలు క్రమం తప్పకుండా అద్దె చెల్లించి, అనంతరం చెల్లింపులు నిలిపివేశాడు. దీంతో తొమ్మిది నెలల అద్దె బకాయిలు పేరుకుపోయాయి. జనవరి 2025లో భవన యజమాని అద్దె బకాయిలు చెల్లించాలని కోరగా, టీడీఎస్ రూ.4.40 లక్షలు మినహాయించి రూ.31.60 లక్షలు నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. ఈ మేరకు రాతపూర్వక ఒప్పందం చేసుకుని, 2025 ఏప్రిల్‌లో భవనాన్ని ఖాళీ చేస్తానని తెలిపాడు. అలాగే జనవరి నుంచి ఏప్రిల్ 2026 వరకు నెలకు రూ.4.20 లక్షల చొప్పున మొత్తం రూ.16.80 లక్షల అద్దె చెల్లించి, మొత్తం బకాయిలు తీర్చి భవనాన్ని ఖాళీ చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ హామీని నెరవేర్చకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ కేసులో నిందితుడు బురుగు ఉదయ్ కుమార్ రెడ్డి (36), కిష్టారెడ్డి కుమారుడు, వృత్తి వ్యాపారం, నివాసం ప్లాట్ నంబర్ 68, సప్తగిరి నగర్, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. నిందితుడిపై జగద్గిరిగుట్ట, జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్లలో కూడా కేసులు ఉన్నట్లు సమాచారం.

చందానగర్ లో 150 నిఘా కెమెరాలు ప్రారంభం

-దాతల సహకారంతో నిఘా వ్యవస్థ బలోపేతం
-సురక్షిత చందానగర్ లక్ష్యంగా పోలీసుల కృషి






శేరిలింగంపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 150 నిఘా కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, ప్రధాన రహదారులు, కాలనీల ప్రవేశ మార్గాలు, వ్యాపార ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుమారు 300 మంది పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్, ఏసిపి సిహెచ్ వై.శ్రీనివాస్ కుమార్ హాజరయ్యారు. వారితో పాటు చందనగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీధర్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిఘా కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, నేరాల గుర్తింపు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని సమావేశంలో వివరించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలను త్వరగా గుర్తించడానికి నిఘా కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. సిసి కెమెరాలకు ఆర్థిక సహకారం అందించిన ఎనిమిది మంది దాతల వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాల రాఘవరావు 3 లక్షలు, వెర్టెక్స్ కన్ స్ట్రక్షన్స్ 3 లక్షలు, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ 2 లక్షల 50 వేలు, రమణమూర్తి 2 లక్షలు, బాణాల గోపాల్ 2 లక్షలు, రఘుపతి రెడ్డి 2 లక్షలు, రాధాకృష్ణ 2 లక్షలు, ప్రేమ్ కుమార్ 1 లక్ష 50 వేలు రూపాయలు అందించారు. దాతల సహకారంతోనే ఈ పెద్ద కార్యక్రమం పూర్తి చేయడం సాధ్యమైందని, వారి సహకారానికి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు. నిఘా కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుంది. కెమెరాల ద్వారా వచ్చే దృశ్యాలను చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన నియంత్రణ గది నుంచి పర్యవేక్షిస్తారు. ఏదైనా అనుమానాస్పద ఘటన కనిపించిన వెంటనే సమీపంలో ఉన్న పోలీసు సిబ్బందికి సమాచారం అందుతుంది. దీని వల్ల ఘటన జరిగిన ప్రాంతానికి పోలీసులు త్వరగా చేరుకోవడానికి వీలు కలుగుతుంది. రాత్రి సమయంలో కూడా నిఘా కొనసాగించడానికి ఈ కెమెరాలు ఉపయోగపడతాయి. ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ఈ వ్యవస్థ అండగా నిలుస్తుందని అధికారులు చెప్పారు. చందానగర్ ప్రాంతంలో రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాలలో కూడా నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి కాలనీ, ప్రతి ప్రధాన రహదారి నిఘా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా తమ కాలనీలలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చందానగర్ పోలీస్ స్టేషన్ ధన్యవాదాలు తెలిపినట్లు ప్రెస్ నోట్ లో పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన చందానగర్ నిర్మాణం సాధ్యమవుతుందని, మీ భద్రత, మా బాధ్యత అనే లక్ష్యంతో పని చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బద్దం కొండల్ రెడ్డి, పుర ప్రముఖులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌పై అవగాహన ఎంతో అవసరం

ప్రారంభ లక్షణాలను గుర్తించి, సకాలంలో చికిత్స పొందాలి-డాక్టర్ వెంకటేశ్వర్ రావు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్20(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, వ్యాధి ప్రారంభ లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌కు చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన శరీరంలో జీర్ణక్రియకు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు కీలక పాత్ర పోషించే ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంథి)లో క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందడాన్ని ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అంటారని వివరించారు. ఈ వ్యాధి ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడం వల్ల చాలా సందర్భాల్లో ఆలస్యంగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.కారణం లేకుండా బరువు తగ్గడం, కడుపు పైభాగంలో నొప్పి, ఆ నొప్పి వీపు వైపు వ్యాపించడం, కళ్లు మరియు చర్మం పసుపు రంగులోకి మారడం (కామెర్లు), ఆకలి మందగించడం, కొత్తగా మధుమేహం రావడం లేదా ఇప్పటికే ఉన్న మధుమేహం నియంత్రణలో లేకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఇటువంటి లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ధూమపానం, అధిక బరువు, దీర్ఘకాలిక క్లోమ గ్రంథి వాపు (జప్రతీశీఅఱష ్ఱఅఎతీమఫ్‌ఱంం), కుటుంబంలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చరిత్ర వంటి అంశాలు ఈ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచవచ్చని పేర్కొన్నారు. వ్యాధిని అనుమానించినప్పుడు రోగి పరిస్థితిని బట్టి సీటీ స్కాన్ (జు ూఝఅ), ఎంఆర్ఐ (వీ=×), ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (జుఖూ) వంటి ఆధునిక పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చని వివరించారు.వ్యాధి నిర్ధారణ అనంతరం క్యాన్సర్ ఏ దశలో ఉందనే అంశాన్ని బట్టి చికిత్సను నిర్ణయిస్తారని తెలిపారు. శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ వంటి చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని, అవసరాన్ని బట్టి వీటిని సమన్వయంతో అందిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాధారణ స్క్రీనింగ్ అవసరం లేదని, కుటుంబ చరిత్ర లేదా ఇతర అధిక ప్రమాద కారకాలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు తగిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో వ్యాధి లక్షణాలపై అవగాహన, సరైన సమయంలో నిర్ధారణ, తగిన చికిత్స కీలకమని డాక్టర్ వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెడ్డి

పాము కాటు తో కోడె మృతి.. రైతు కుటుంబం దిగ్భ్రాంతి



నారాయణపేట నవంబర్ 20: లక్ష రూపాయల కోడె పాము కాటు వల్ల మృతి చెందడంతో నారాయణ పేటపట్టణానికి చెందిన రైతు గోవింద గేరి నర్సింలు కుటుంబం దిగ్భ్రాంతికి గురి అయింది.పొలం పనుల్లో అండగా ఉన్న కోడె అకాల మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది .పొలం దగ్గర పశువులు మేప డానికి పొలంలో కేదెలని విడిచిన సందర్భంగా పాము కాటు వేయడం వల్ల కోడె అప్పటికప్పుడే మృతి చెందింది. భారతీయ కిసాన్ సంఘం నాయకుడు వెంకోబా,నర్సింలు,కిష్టప్ప,దేవెంద్రప్ప ఈ విషయాన్ని తాసిల్దార్, పశుసంవర్ధక శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.జరిగిన నష్టానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్



నారాయణపేట నవంబర్ 20 : విజ్ఞానాన్ని అందించే గ్రంధాలయాలను ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకో వాలని నారాయణపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నారాయణపేట గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడు తూ నూతన గ్రంధాలయ భవనం త్వరలో అందుబా టులోకి రానుందని తెలి పారు.గ్రంధాలయల ప్రాము ఖ్యత వివరించేందుకు వారం రోజుల పాటు విద్యా ర్థులకు పాటలు, ఉపన్యా సాలు,వ్యాసరచన,చిత్రలేఖనం,ముగ్గుల పోటీలు ఇలా అనేక కార్యక్రమాలు నిర్వ హించి నేడు విజేతలకు బహుమతుల ప్రదానం చేశామన్నారు.గ్రంధాలయ వారోత్సవాల ను విజయ వంతంగా నిర్వహించిన లైబ్రేరియన్ లు,సిబ్బంది సహకరించిన ఉపాధ్యా యులు,వివిధ రంగాల వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో లైబ్రేరియన్ లు శిల్ప, రామ్మోహన్,భారతి,సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన కేయూ విసి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్20 (లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ, కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎంబీఏ) విభాగంలో రూ.13 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, ఆధునిక విద్యావిధానంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడం ద్వారా వారి నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, సహాయ రిజిస్ట్రార్ సునీల్ కుమార్, ఎంబీఏ విభాగ అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ సాయి చరణ్, డాక్టర్ మయూరి, డాక్టర్ సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లిలో ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం..

ముగ్గురు నిందితులు అరెస్ట్

మద్యం మత్తులో ఆయుధాలతో దాడి.. మరో నిందితుడు పరారీలో



సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగంపల్లిలో మద్యం మత్తులో ఆటో డ్రైవర్‌పై ఆయుధాలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. 2026 నవంబర్ 1వ తేదీ రాత్రి సుమారు 11.25 గంటల సమయంలో లింగంపల్లి రైతు బజార్ యూటర్న్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మద్యం అధికంగా సేవించిన నిందితులు ఆటో డ్రైవర్‌పై ఆయుధాలతో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ దాడిలో ఆటో డ్రైవర్ తలకు, పెదవులకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి.ఈ ఘటనపై గాయపడిన వ్యక్తి భార్య కవిత 2026 నవంబర్ 2వ తేదీన చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.సంధ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తొలుత బీఎన్ఎస్ 126(2), 118(1), 352, 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా, దర్యాప్తులో హత్యాయత్నానికి సంబంధించిన అంశాలు వెలుగులోకి రావడంతో సెక్షన్ 109(1)తో పాటు 126(2), 352, 351(2) ఆర్/డబ్ల్యూ 3(5) బీఎన్ఎస్ సెక్షన్లకు మార్చారు. ఈ క్రమంలో నవంబర్ 19వ తేదీన శేరిలింగంపల్లి తారానగర్ ప్రాంతంలో నిందితులు ఉన్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్ఐ జి.సంధ్య పోలీసు సిబ్బంది, క్రైమ్ టీమ్‌తో కలిసి అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ-1 దుర్గాప్రసాద్, ఏ-2 రమణ, ఏ-3 రాహుల్ నాయక్‌లను అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

గచ్చిబౌలి పీజీ హాస్టల్‌లో డ్రగ్స్ కలకలం

ఈగల్ ఫోర్స్ దాడుల్లో ఆరుగురికి గంజాయి పాజిటివ్..

15 గ్రాముల గంజాయి స్వాధీనం



సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : గచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ఓ మెన్స్ పీజీ హాస్టల్‌లో డ్రగ్స్ వ్యవహారం కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం మేరకు తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు సంబంధిత పీజీ హాస్టల్‌పై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న యువకులకు డ్రగ్స్ వినియోగానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించగా పలువురికి పాజిటివ్‌గా నిర్ధారణ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈగల్ ఫోర్స్ అధికారులు హాస్టల్‌లో ఉంటున్న మొత్తం ఎనిమిది మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరుగురికి గంజాయిలో ఉండే టెట్రాహైడ్రోకాన్నబినాల్ (టిహెచ్ సి) పాజిటివ్‌గా వచ్చినట్లు సమాచారం. దాడుల సమయంలో సుమారు 15 గ్రాముల గంజాయితో పాటు ముందుగానే చుట్టి సిద్ధం చేసిన ఫ్రీ రోల్డ్ కోన్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా హాస్టల్‌లో గంజాయి సరఫరా చేస్తున్నారనే అనుమానంతో ముగ్గురు వ్యక్తులను ఈగల్ ఫోర్స్ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. వారిలో ఒకరు అమెజాన్‌లో డెలివరీ బాయ్‌గా, మరొకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, ఇంకొకరు ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న యువకులు ఈ వ్యవహారంలో ఉన్నారనే విషయం స్థానికంగా చర్చకు దారితీసింది. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని అధికారులు కౌన్సెలింగ్ నిమిత్తం తరలించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గంజాయి వినియోగం, సరఫరా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

పిల్లల హక్కులను కాలరాయకండి!

బాల్యాన్ని బంధి చేయకండి
పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుదాం
రానున్న భవిష్యత్తు పిల్లలదే

కరీంనగర్ నవంబర్ 20 లోకల్ గైడ్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే వసతి గృహ విద్యార్థులకు చలి ఉండడంవల్లవేడి నీళ్ళు అందించండి రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ లో విలేకరులతో మాట్లాడారు. బాల్యాన్ని బంధి చేయకండి ఆడుకునే వయసులో అందాన్ని ఇద్దాం ఎదిగే వయసులో చిన్నారులకు స్వేచ్ఛ ఇద్దామని ఆయన పేర్కొన్నారు. బాల కార్మిక చట్టాలు బాలల హక్కుల చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆయనే కోరారు పిల్లలు వారి హక్కులను తెలుసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. చిన్నారి బాలలకు సమాచారాన్ని పంచుకోడాన్ని పరస్పర అవగాహన పెంచుకోవడానికి ప్రోత్సహించేందుకు అందరం కృషి చేద్దామ న్నారు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని ఆయన పేర్కొన్నారు బాలల చే ఎవరైనా పని చేపించినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని ఆయన కోరారు. చిన్నారి బాలల వారి హక్కులను కాల రాయకూడదని అన్నారు వారికోసం స్వచ్ఛమైన వాతావరణంలో



వారికి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు చిన్నారి బాలబాలికలను తల్లిదండ్రులు విద్య అందించేందుకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మా బాలల హక్కుల ప్రజావేదిక గత రెండు దశాబ్దాలుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన కోసం బాలల హక్కుల కోసం నిరంతరంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు తెలంగాణ బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఆయన కోరార చిన్నారి బాలబాలికలు భవిష్యత్ తరాలకు ఆదర్శం నిలిచేందుకు శ్రమించాలని అన్నారు చిన్నారి బాలబాలికలు చిన్ననాటి నుండి పట్టుదల విద్య పైన దృష్టి పెట్టి విజ్ఞానాన్ని పెంచుకోవాలని మహనీయుల పుస్తక పఠన చేయాలని ఆయన కోరారు. చిన్నారులు తల్లిదండ్రుల కోసం కలం నిజం చేసేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిరంతరంగా శ్రమించాలని ఆయన పేర్కొన్నారు. నవంబర్ మాసం అంటేనే బాలలకు పండుగ రోజే లే చిన్నారి బాలబాలికలతో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం వేడుకలు సామాజికవేత్త బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ చిన్నారుల హక్కుల కోసం పనిచేస్తున్నామని అని తెలిపారు తీవ్రమైన చలి ఉన్నందున వల్ల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వసతి గృహ విద్యార్థులకు వేడి వాటర్ అందించాలని దుప్పట్లు దోమతెరలు అందించాలని కిటికీలను రిపేర్ చేపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు..

భగత్ నగర్‌లో నూతన సంఘం డెయిరీ పార్లర్ ప్రారంభం

రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ నవంబర్ 20 లోకల్ గైడ్ ప్రతినిధి : స్థానికులకు మరింత చేరువైన నాణ్యమైన, స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ లో వాటర్ ట్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సంఘం డెయిరీ పార్లర్' ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, ప్రస్తుత నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన పార్లర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. నాణ్యమైన, స్వచ్ఛమైన పాలు మరియు పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. భగత్ నగర్ పరిసర ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ నూతన డెయిరీ పార్లర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, పార్లర్ నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, చొప్పరి జయశ్రీ, సొగాని కొమురయ్య, ఇతర బిజెపి నాయకులు పండుగ నాగరాజు, రాము, సంఘం డైరీ యాజమాన్యం అచ్యుత్ రావు, ప్రకాష్ మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చందానగర్ లో నిఘా కెమెరాల ప్రారంభోత్సవం

ప్రజల భద్రతే లక్ష్యంగా నిఘా వ్యవస్థ బలోపేతం





సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, శేరిలింగంపల్లి ఉప పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, ఏసిపి సిహెచ్.వై శ్రీనివాస్ కుమార్, చందానగర్ సిఐ శ్రీధర్ కుమార్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడారు..ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసు శాఖ ఏర్పాటు చేస్తున్న నిఘా కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రతి కాలనీ, ప్రతి బస్తీ, ప్రతి ప్రధాన కూడలిలో నిఘా కెమెరాలు ఉంటే మహిళలు, పిల్లలు, వృద్ధులకు మరింత భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ కాలనీలు, అపార్ట్ మెంట్లు, వ్యాపార సముదాయాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవరావు, ప్రీతం, బద్దం కొండల్ రెడ్డి, బేరి రామచందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు.. యువత భవిష్యత్తుకై ఉద్యమిద్దాం


డిసెంబర్ 7న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి



కరీంనగర్ నవంబర్ 20 లోకల్ గైడ్ ప్రతినిధి : ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ ప్రజాస్వామ్య పరిరక్షణకు.. యువత భవిష్యత్తుకై ఉద్యమించాలని, కరీంనగర్ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 7న తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ (ఛలో ఢిల్లీ) కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లాసమితిల ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని తెలంగాణ చౌక్ లో విడుదలచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఈ పార్లమెంట్ మార్చ్ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. భగత్‌సింగ్, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ శాస్త్రీయ దృక్పథం, సామాజిక న్యాయం, సమానత్వం ఆధారంగా నూతన భారత నిర్మాణం కోసం యువతరం ఉద్యమించాలని వారుపిలుపునిచ్చారు. విద్యార్థులు, యువజనులు ప్రజాస్వామ్యం, విద్య, ఉపాధి హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్ (బనేగా)ను చట్టంగా తీసుకురావాలని, ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని --2020ను ఉపసంహరించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, అందరికీ ఉచితంగా సమాన నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలనుంచి యువజనులు, విద్యార్థులు పెద్దఎత్తున డిసెంబర్ 7 పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొని విజయవంతం చేయాలని యుగంధర్, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసి బోజుల సంతోష్ చారి, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుచెంచల మురళి, కసిరెడ్డి సందీప్ రెడ్డి సహాయ కార్యదర్శి పెనుమల్ల ఉదయ్ భాస్కర్, నగర సహాయ కార్యదర్శి జువ్వాజీ తిరుపతి, దినేష్, అక్షయ్, హేమంత్, లక్ష్మణ్,అనిల్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో నవంబర్ 21న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు

విశ్వబ్రాహ్మణ, విశ్వబ్రహ్మణ మను మయ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో
వేడుకలకు ఏర్పాట్లు గౌరవ సలహాదారుడు వి.పెద్ద నారాయణ చారి



మహబూబ్‌నగర్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలను నవంబర్ 21న మహబూబ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ, విశ్వబ్రహ్మణ మను మయటౌన్ కమిటీల సమన్వయంతో ఈ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి బోధనలు, కాలజ్ఞానం, ఆధ్యాత్మిక సందేశాలు సమాజానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోనున్నారు. స్వామివారి ఆశయాలు, బోధనలు భావితరాలకు తెలియజేయడంతో పాటు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, కమిటీల సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. జయంతి ఉత్సవాల అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ సలహాదారుడు ప్రభుత్వ విశ్రాంత జిల్లా అధికారి వి.పెద్ద నారాయణ చారి మాట్లాడుతూ.. వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఉత్సవాలను విజయవంతం చేయడానికి విశ్వబ్రాహ్మణ సోదరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పోలంపల్లిలో పేదల సొంతింటి కలకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ హేమలత బాలాజీ!

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో 10 ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన!



కారేపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీ ప్రత్యేక చొరవ చూపారు. ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా 10 గృహాల నిర్మాణాలకు ఆమె శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, డీసీసీ కార్యదర్శి దారావత్ బద్రునాయక్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదలకు కూడు, గూడు కల్పించడమే ఇందిరమ్మ రాజ్యం ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఉండకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక కృషి, సహకారంతో గ్రామానికి మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేస్తున్న కృషికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సర్పంచ్ లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ సర్వన్, వార్డు సభ్యులు రమేష్, లావణ్య, సంపత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్, కళ్యాణ్, రాందాస్, భూక్య బద్రు, లక్ష్మణ్, వినాయక్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

కరువు కోరల్లో రైతులు..

బావుల పూడికతీతకు ఉపాధి హామీ అండ కావాలి!

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి..
సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివ నాయక్ డిమాండ్




కారేపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) : రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు శివ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వ్యవసాయ రంగంలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని, పెరిగిన పెట్టుబడులు, సాగు ఖర్చులతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వ్యవసాయ బావుల్లో పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రైతులు సొంత ఖర్చులతో పూడికతీత పనులు చేయించుకునే పరిస్థితి లేనందున ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులు చేపట్టాలని సూచించారు. దీనివల్ల రైతులకు మేలు జరగడంతో పాటు వ్యవసాయ కూలీలకు స్థానికంగా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని వానాకాలం పంటల్లో సగం కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం కరువు నివారణకు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించకపోవడం, సహాయక చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద, మధ్యతరగతి ప్రజల ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతోందని, తీవ్ర ఎండల కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల బావుల్లో పూడికతీత పనులు చేపట్టాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కరువు సహాయక చర్యలు అమలు చేయడంతో పాటు ఆహార భద్రత, ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని శివ నాయక్ డిమాండ్ చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

ప్రతి నీటి బొట్టులోనూ విలువ తెలుస్తుంది..
సొంతంగా నీటిని మోస్తేనే కష్టం అర్థమవుతుంది!

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. ప్రజలకు పలు సూచనలు చేసిన.. డాక్టర్ సుకుమార్ప్రత్యేక కథనం



సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : "మీరు స్వయంగా నీటిని మోసుకెళ్లినప్పుడే ప్రతి నీటి బొట్టు విలువ ఏమిటో అర్థమవుతుంది" అనే సందేశం నీటి సంరక్షణ ఆవశ్యకతను చాటి చెబుతోంది. మన దైనందిన జీవితంలో కుళాయి తిప్పగానే నీరు అందుబాటులోకి వస్తుండటంతో చాలామంది నీటి విలువను గుర్తించకుండా వృథా చేస్తున్నారు. కానీ నీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బిందెలతో నీటిని తీసుకొచ్చే కుటుంబాలను చూస్తే నీటి ప్రాధాన్యత ఎంత గొప్పదో అర్థమవుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ..నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపదని, దానిని పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. మనం స్వయంగా నీటిని మోసుకెళ్లే పరిస్థితి వచ్చినప్పుడే దాని విలువ, దాని కోసం పడే శ్రమ అర్థమవుతాయని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనంత నీటిని మాత్రమే వినియోగించాలని, కుళాయిలను ఉపయోగించిన వెంటనే మూసివేయాలని, ఇంట్లో నీటి పైపుల లీకేజీలను వెంటనే అరికట్టాలని సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని కోరారు. వాహనాల శుభ్రతకు, మొక్కలకు నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, నీటి ప్రాధాన్యతపై పిల్లలకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భ జలాల అధిక వినియోగం, వాతావరణ మార్పుల కారణంగా నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. అనేక ప్రాంతాల్లో వేసవి కాలంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు నీటి కొరతతో ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు నిర్లక్ష్యంగా నీటిని వృథా చేయడం ఆందోళన కలిగిస్తోంది. చెరువులు, కుంటలు, సహజ నీటి వనరులను పరిరక్షించడం, వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని డాక్టర్ సుకుమార్ పేర్కొన్నారు. నీటి సంరక్షణ అనేది ప్రభుత్వాలకే పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "నేటి నీటి పొదుపే రేపటి తరాలకు భరోసా. నీటిని కాపాడుకుందాం.. ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావిద్దాం.. భావితరాలకు నీటి భద్రత కల్పిద్దాం.

తెలంగాణ అగ్నిమాపక, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా వీసీ సజ్జనార్ బాధ్యతల స్వీకరణ

ప్రాణ, ఆస్తి నష్టం నివారణే ప్రథమ లక్ష్యం

-రెస్పాన్స్ టైమ్ తగ్గించి వేగవంతమైన సేవలు అందిస్తాం



హైదరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ (ఫైర్ సర్వీసెస్), స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా నవంబర్ 19న బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు ఆస్తి నష్టాన్ని నివారించడమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక శాఖ స్పందించే సమయం అత్యంత కీలకమని, ఈ నేపథ్యంలో సంఘటనా స్థలానికి చేరుకునే రెస్పాన్స్ టైమ్‌ను మరింత తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందిస్తామని వెల్లడించారు. అగ్నిమాపక సిబ్బందికి మెరుగైన శిక్షణ, ఆధునిక పరికరాల వినియోగం, సమన్వయం, అప్రమత్తతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడంపై కూడా దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సేవలను మరింత పటిష్టం చేస్తూ, భద్రతా వ్యవస్థలో క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం, సమర్థతను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విపత్తుల సమయంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా రెండు శాఖలను ఆధునిక సాంకేతికతతో మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు.

అప్పాయిగూడెంలో సంక్షేమ పథకంపై సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రత్యేక చొరవ!

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పరిశీలించిన ఎంపీడీఓ పద్మ..

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు



కారేపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు తీరును ఎంపీడీఓ పద్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పథకాన్ని వినియోగించుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని తెలిపారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలుపై సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తున్నారు. పథకం అమలులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎమ్మెల్యే అనుచరులు ఎస్.ఎన్. నాయక్, ఉప సర్పంచ్ సంధ్యారాణి, నాయకులు పుల్సాం భద్రం, భద్రు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రీల్ మేకర్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జర్నలిస్టులు కాదు

జర్నలిస్టులకు కల్పించే రక్షణ వారికి వర్తించదు..

సుప్రీంకోర్టులో ఢిల్లీ పోలీసుల కౌంటర్ అఫిడవిట్

న్యూఢిల్లీ, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) : రీల్ మేకర్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు జర్నలిస్టులుగా పరిగణించబడరని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. జర్నలిస్టులకు కల్పించే ప్రత్యేక రక్షణలు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, రీల్ మేకర్లకు వర్తించవని పేర్కొంటూ సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఇటీవల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిరసనలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నిరసనలను వార్తా సేకరణ కోసం కవర్ చేస్తున్న జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు తమ వైఖరిని వివరిస్తూ కోర్టులో అఫిడవిట్ సమర్పించారు. కొందరు వ్యక్తులు కెమెరాలు, మైక్రోఫోన్లు పట్టుకుని యూట్యూబ్ వీడియోలు, రీల్స్ రూపొందిస్తున్న కంటెంట్ క్రియేటర్లని పోలీసులు తమ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిజమైన జర్నలిస్టులు, రీల్ మేకర్స్ మధ్య తేడాను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, కంటెంట్ క్రియేటర్ల కార్యకలాపాలను అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని పోలీసులు స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమాలను కవర్ చేసే సమయంలో జర్నలిస్టులకు వర్తించే మార్గదర్శకాలను రూపొందించడం వెనుక అసలు ఉద్దేశం వృత్తిపరమైన జర్నలిస్టులను, కేవలం సోషల్ మీడియా కంటెంట్ కోసం వీడియోలు తీసేవారిని గుర్తించడమేనని వివరించారు. ఈ పరిణామంతో జర్నలిజం వృత్తి, సోషల్ మీడియా కంటెంట్ క్రియేషన్ మధ్య ఉన్న వ్యత్యాసంపై మరోసారి చర్చ మొదలైంది.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట నవంబర్ 20 : దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం ప్రారంభించి అనేకమంది పేద ప్రజల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిం దని నారాయణపేట ఎమ్మె ల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శు క్రవారం ధన్వా డ రైతు వేదికలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథ కాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పాల్గొని పథకం గురించి ప్రజలకు వివరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ అనేక కుటుంబాలలో యజమాని చనిపోతే ఆ కుటుంబం ఎంత కష్టాల పాలయిందో మనం చూసా మని తెలిపారు. అలాంటి కష్టాలు రాకుండా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలో చన విధానంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేశారని తెలిపా రు. ఇదివరకు రైతు బీమా కేవలం రైతు కుటుంబానికే ఉంటుంది. కానీ మిగతా ప్రజలకు ఎలాంటి బీమా లేనందున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుం బంలో ఇందిరమ్మ భీమా అమలు చేస్తారని తెలిపా రు. ప్రతి గ్రామంలో కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి బీమా నమోదు చేస్తారని తెలిపారు. 18 నుండి 59 వయసుగల కుటుంబ సభ్యులలో ఒకరు నామినేగా పెట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశం లో సర్పంచ్ జ్యోతి, అధికా రులు జడ్. పి. సి. ఈ. ఓ. తహసీల్దార్ ఎం. పి. డి. ఓ. స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ అధికారి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యం పట్ల నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట నవంబర్ 20 : పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ వైద్య సిబ్బంది విధులు నిర్లక్ష్యం వహించకుండ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే తెలంగాణ మోడల్ స్కూల్ ,జూనియర్ కళా శాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు, స్టాకు వివరాలు తెలుసుకున్నారు. మోడల్ స్కూల్లో పదవ తరగతి క్లాస్ రూమ్ తనిఖీ చేసి, ఇంటర్ సెకండియర్ బైపీసీ బాటనీ క్లాస్ని తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి ఫ్యూచర్ ప్లాన్ గురించి విద్యార్థులను ఏమి అవు తారని తెలుసుకున్న కలెక్టర్ విద్యార్థులు సాఫ్ట్వేర్ బి.టెక్, బి.ఎస్.సి నర్సింగ్ చేస్తాం అన్నారు విద్యార్థు లు.మెడికల్ కాలేజ్ నారా యణపేట్లో ఉంది అన్నా కలెక్టర్.10 గంటలు చది వితే మెడికల్ సీట్ వస్తది అన్నారు.ఈరోజు ఎంతమంది గైర్హాజరయ్యా రని సిబ్బంది నీ అడిగారు. సాయంత్రం తనకు రిపోర్ట్ పంపాలని ఎంఈఓ ను ఆదేశించారు. కంప్యూటర్ సిస్టంలో ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ చూసి 13 మందిని నోటీసులు ఇవ్వా లని ఆదేశించారు. మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం తయారు చేయాలని ఏజె న్సీ వారికి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీని రద్దు చేయాలని ఎం.ఈ.ఓ నీ ఆదేశించారు. విద్యార్థు లు కష్టపడి చదవాలని ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అధికారులు ఉన్నత స్థాయి ని పొందారు అనితెలిపారు. ఉపాధ్యాయులు బోధన ఎలా చేస్తున్నారని అడిగా రు. భోజనం కమిటీ ఉందా అని కలెక్టర్ ప్రశ్నించారు. అలాగే మోడల్ స్కూల్ లేడీస్ హాస్టల్ ని తనిఖీ చేసి ఏర్పాట్లు వసతుల గురించి ఆరా తీశారు. అధికారులు తహసీల్దార్ యం. ఈ. ఓ. తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేస్తే కఠిన చర్యలు

ఎస్పి వినీత్



నారాయణపేట నవంబర్ : జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారా లు, కుల, మత, ప్రాంతీయ విభేదాలను ప్రేరేపించే పోస్టులు, ఇతరుల మనోభా వాలను దెబ్బతీసే విధమైన ఫోటోలు, వీడియోలు షేర్ చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఫేస్ బుక్ ,ఎక్స్,వాట్సాప్ తదితర సామాజిక మాధ్య మాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే, ఒక వర్గాన్ని కించపరిచే విధమైన పోస్టు లు చేయడం, ఇతరులు చేసిన పోస్టులను ఎలాంటి నిర్ధారణ లేకుండా షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చట్టరీత్యా నేర మని తెలిపారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే వివా దాస్పద వీడియోలు, ఫోటోలు, సందేశాలను పరిశీలించకుండా ఇత రులకు పంపవద్దని సూచిం చారు. అభ్యంతరకరమైన పోస్టులను ఫార్వర్డ్ చేసే వారితో పాటు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సహక రించే గ్రూప్ అడ్మిన్ల బాధ్య తను కూడా పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సామాజిక మాధ్య మాలను ప్రజలకు ఉపయో గపడే సమాచారాన్ని పంచుకోవడానికి, మంచి కార్యక్రమాల ప్రచారానికి మాత్రమే వినియోగిం చాలని, వ్యక్తిగత విద్వే షాలు, రాజకీయ, కుల, మతపరమైన విభేదాలను రెచ్చగొట్టడానికి వేదికలుగా మార్చుకోవద్దని సూచించా రు.సోషల్ మీడియా వేది కలపై నిరంతరం నిఘా ఉంచేందుకు ప్రత్యేక పర్య వేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఇలాంటి అసాంఘి క కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించా రు. ప్రజలందరూ సామాజిక మాధ్యమాల్లో ఏదైనా పోస్టు చేసే ముందు లేదా ఇతరు లకు ఫార్వర్డ్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధా రించుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే సమాచారాన్ని ప్రచారం చేయకుండా బాధ్యతా యుతంగా వ్యవహరిం చాలని ఎస్పీ కోరారు.

రాజోలులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పోస్టర్ల ఆవిష్కరణ



లోకల్ గైడ్, కురవి , నవంబర్ 20 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులను అందజేశారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి అంబటి విష్ణువర్ధన్, ఉప సర్పంచ్ కొక్కు శ్రీనివాస్, నేతలు బందేల సంజీవ రెడ్డి, బందేల సోమిరెడ్డి, అంబటి గోవర్ధన్, కందాల వెంకన్న, ఎస్కే కరీం, అత్తనూరి నాగన్న, చందా వెంకన్న, గుంటక వెంకటేశం, రడం శ్రీను, కందాల పుల్లయ్య, పోగుల రామ్మూర్తి, చెవుల మల్లయ్య, మిరంపెల్లి ఉపేందర్, కుర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు: కుర్రి శ్రీను – రూ. 54,000 మిరంపెల్లి సావిత్రి – రూ. 25,000 బోయిన భవాని – రూ. 13,500 ఈ సందర్భంగా వారు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ్ చంద్ర నాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 20: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహించి, ఈరోజు ముగింపు వేడుకలు, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాలతో నిరుపేద విద్యార్థులకు, నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పోటీ తత్వాన్ని అలవర్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు మనిషి విజ్ఞానానికి, జీవన మనుగడకు కేంద్రాలని, సగటు మనిషి కొనుగోలు చేయలేని విలువైన గ్రంథాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇతర పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం సంపాదించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ, సీనియర్ నాయకులు నర్సింగా శ్రీనివాస్, సీనియర్ పాఠకుడు అబ్బగాని భాస్కర్, ఉపాధ్యాయులు రాచకొండ ఉపేందర్, గాడిపల్లి ప్రవీణ్, జి. అనూజ, ప్రవీణ్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.


పిల్లల హక్కుల పరిరక్షణ,
ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

... జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



లోకల్ గైడ్ మహబూబాబాద్ నవంబర్ 20. : మహబూబాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. పిల్లలను ఆప్యాయంగా పలకరించి కలిసి భోజనం చేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. యూనివర్సల్ చిల్డ్రన్స్ డే ప్రపంచ బాలల దినోత్సవం. సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణం బాలసదనంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం చిన్నారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం సురక్షితమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం కోసం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం బాల సదనం పరిధిలోని (5) చిల్డ్రన్స్ కేర్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం మరియు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. చలికాలం నేపథ్యంలో స్వెటర్స్, కరాటే యూనిఫామ్, అందించారు చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, చిల్డ్రన్స్ కేర్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా సమాచారం ఇవ్వాలని సంబధిత అధికారులకు సూచించారు, స్పెషల్ అడాప్షన్ ఏజెన్సీ కేంద్రం ఏర్పాటు కోసం పాత భవనాన్ని పరిశీలించి, మరమ్మత్తుల కోసం వెంటనే నిధులను మంజూరు చేయడం జరిగింది, ఈ కేంద్రంలో 0 నుండి 6 సంవత్సరాల వదిలి వేసిన పిల్లలు, అడాప్షన్ పిల్లలు, ఉంటారు వారి యొక్క క్షేమాలు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తక్షణమే కేంద్రం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, బాలల పరిరక్షణ అధికారి (ఇఇజూబా) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జజెజ) సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను
ఆశీర్వదించిన చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 20: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు పూజిత ఉ శ్రవణ్ కుమార్ లను మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ దంపతులు ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు జీవితాంతం అన్యోన్యతతో, ప్రేమానురాగాలతో, సుఖసంతోషాలతో కలిసిమెలిసి జీవించాలని, వారి వైవాహిక జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు హైమా నీరుటి లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, గాడిపెల్లి లావణ్య చరణ్, పట్టణ నాయకులు చారి, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు బెల్లం చంటి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలి.

-- ప్రభుత్వం స్పందించి అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందించాలి:

బుద్దారం గ్రామ సర్పంచ్ బి. లక్ష్మణ్



లోకల్ గైడ్/తాండూర్ : గత రెండు రోజుల క్రితం మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసిన విషయం విధితమే.చేయుత పింఛన్లతోపాటు అర్హులైన వృద్ధులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని పెద్దేముల్ మండల పరిధిలోని బుద్దారం గ్రామ సర్పంచ్ బి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు.శు క్రవారం బుద్దారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా పింఛన్లు మంజూరైన 12 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి. లక్ష్మణ్ మాట్లాడుతూ.. కొత్తగా బుద్దారం గ్రామానికి 12 పింఛన్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా, మిగతా అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లను సైతం వీలైనంత త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృద్ధులకు పింఛన్లు ఎంతో ఆసరాగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మొగులమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు వెంకటయ్య, మొగులప్ప, మంగమ్మ, సౌజన్యతో, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ల రెండెడ్డి

అభివృద్ధి పనులపై అధికారుల కసరత్తు.

-- పలు అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో స్థలాల పరిశీలన



లోకల్ గైడ్/తాండూర్ : పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామ పంచాయతీలో వివిధ అభివృద్ధి పనుల అమలుకు అధికారులు శుక్రవారం కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా పశువుల తొట్టెలు, సామూహిక ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ పనులతో పాటు గ్రామ సంస్థ భవనం, సీసీఎస్‌సీ భవన నిర్మాణాలకు సంబంధించి స్థలాలను గుర్తించి మార్కింగ్ నిర్వహించారు. గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల అమలుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తదుపరి చర్యలకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఇంచార్జి డీఎల్‌పీఓ రతన్ సింగ్, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం రిటైర్మెంట్ పించన్ అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట నవంబర్ 20 : మండల స్థాయి నుంచిజిల్లా,రాష్ట్రజాతీయ ఎల్ స్థాయి వరకు ప్రజల కోసం పని చేస్తున్న జర్న లిస్టులకు రిటైర్మెంట్ పించ న్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకట నలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు.సమాజంలోని ప్రతి సమస్యను జర్నలిస్టులు తమ కలం, గళం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కా రంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. కానీ జర్నలిస్టుల జీవితాలు చాలా ఇబ్బందుల్లో ఉన్నా యని అన్నారు.వారి సంపా దనతో పిల్లల మంచి చదు వులను నేర్పించ లేక పోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వృద్దాప్యంలో సంపాదన లేని పిల్లలపై ఆదారపడలేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వారిని ఆదుకోవడం కోసం జర్నలిస్టులకు రిటై ర్మెంట్ పించన్ అమలు చేయాలని కోరారు.

పేట మండల టి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శిగా దస్తప్ప



నారాయణపేట నవంబర్ 20 : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నారాయణపేట మండలం యి ఆర్ ఎస్ మండల ప్రధా న కార్యదర్శి గా చుక్క దస్తప్పనియమితులయ్యారు.ఈ సందర్భంగా పార్టీ తరపున ఆయన నియామకాన్ని అధికారి కంగా జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్ అందజేశారు. దస్తప్ప పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయక త్వంలో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, నారాయణపేట మండల పరిధిలో పార్టీని క్షేత్రస్థా యిలో బలోపేతం చేయాల ని సూచించా రు.అలాగే మండలంలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారా నికి నిరంతరం కృషి చేయా లని కోరారు.

హఫీజ్‌పేట్ వార్డులో
ఇందిరమ్మ జీవిత బీమా పథకం రసీదు అందజేత

క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్





సైబరాబాద్, నవంబర్ 20 (,లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగమైన ఇందిరమ్మ జీవిత బీమా పథకం రసీదును మియాపూర్ సర్కిల్-48, సీఎంసీ పరిధిలోని హఫీజ్‌పేట్ వార్డులో లబ్ధిదారునికి అధికారికంగా అందజేశారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ స్వయంగా వార్డులో పర్యటించి తనిఖీ నిర్వహించి రసీదును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారునితో మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఉద్దేశం, దీని ద్వారా కలిగే ప్రయోజనాలు, అర్హత నిబంధనలు, ప్రీమియం వివరాలు, క్లెయిమ్ చేసుకునే విధానం గురించి వివరంగా వివరించారు. పథకానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో పారదర్శకంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక వార్డు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడం, ఆపద సమయంలో ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి క్షేత్ర పర్యటనలు, తనిఖీలు కొనసాగుతాయని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ వెల్లడించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీతారాంరెడ్డి



లోకల్ గైడ్, బయ్యారం, నవంబర్ 20: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూలకంటి సీతారాం రెడ్డి బాధితులకు అందజేశారు. కోడిపుంజుల తండా గ్రామానికి చెందిన వెర్ర్యా నాయక్ కు మంజూరైన రూ.59,000 చెక్కును, రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్.సి.పురం గ్రామానికి చెందిన స్వామికి మంజూరైన రూ.44,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి సీతారాం రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడితే ఆర్థికంగా కుంగిపోకూడదనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పనిచేస్తుందని అన్నారు. బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా గారి ఆధ్వర్యంలో విజయవంతంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

-- విద్యార్థుల ప్రతిభకు విశేష ప్రోత్సాహం



ఖమ్మం : లోకల్ గైడ్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పూవాళ్ళ దుర్గా ప్రసాద్, డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఎంసీ చైర్మన్ హనుమంతు రావు, కమర్తపు మురళి, రావూరి సాయిధబాబు, పుచ్చకాయల వీరభద్రం తదితరులు హాజరయ్యారు. సుడా చైర్మన్ పూవాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఎంతో ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో, అందరినీ సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించిన చైర్మన్ గారి కృషిని ప్రశంసించారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువతలో పఠనాసక్తి పెంపొందించడంతో పాటు వారిలోని ప్రతిభను వెలికితీసేలా చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా గారు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. వారం రోజుల పాటు అన్ని కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించిన చైర్మన్, కార్యదర్శి మరియు సిబ్బందిని అభినందించారు. అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డాన్స్, యోగా తదితర పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా మాట్లాడుతూ, 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యదర్శి మరియు గ్రంథాలయ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రత్యేక చొరవ, సహకారంతో జిల్లా గ్రంథాలయ సంస్థకు నూతన భవనం అందుబాటులోకి రానుండటం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి గారు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. వచ్చే సంవత్సరం 60వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో అందుబాటులోకి రానున్న నూతన గ్రంథాలయ భవనంలో మరింత ఘనంగా నిర్వహించుకుందామని ఆకాంక్షించారు. అందరి సహకారంతో ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ సి.హెచ్. మాలసూరు, గ్రేడ్-3 లైబ్రేరియన్లు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్, ఇతర సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో
ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రారంభం

తొలిరోజే 75 మంది లబ్ధిదారుల నమోదు..

15 వార్డుల్లో అర్హులందరికీ దశలవారీగా అవకాశం







లోకల్ గైడ్ఆమనగల్, నవంబర్ 20 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు ప్రక్రియ ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో శు క్రవారం ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్యా నాయక్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, రంగారెడ్డి జిల్లా ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. సురేష్, వైస్ చైర్‌పర్సన్ టి. గీత, మున్సిపల్ కమిషనర్ ఎన్. రాఘవేందర్ రెడ్డి సమక్షంలో పథకం నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజే 75 మంది లబ్ధిదారులు పథకంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 15 వార్డుల్లో అర్హులైన కుటుంబాలన్నింటికీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దశలవారీగా నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా బీమా భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్. జగన్, జె. ధోలి, ఎన్. సునీత, ఏ. రమేష్, ఎం. వెంకటయ్య, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ఇన్‌చార్జి మేనేజర్, క్యాంప్ సూపర్‌వైజర్ సి. ఆంజనేయులు, క్యాంప్ ఇన్‌చార్జులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు

దేవునిపడకల్‌లో పరిశ్రమ భవన సముదాయాలకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి శంకుస్థాపన

మహీధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు.. రైతుల ఆదాయాభివృద్ధికి కొత్త అవకాశాలు







లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 20: రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మరింత విలువ కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ (వెంకటాపూర్) గ్రామంలో మహీధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమ భవన సముదాయాలకు త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానికంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు ఆధునిక ప్రాసెసింగ్ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. పంటలను నేరుగా విక్రయించడంతో పాటు వాటిని శుద్ధి చేసి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్కెట్‌లోకి తీసుకువచ్చే అవకాశం రైతులకు లభించనుంది. తద్వారా రైతులకు మెరుగైన ఆదాయం సమకూరడంతో పాటు వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి.ముఖ్యంగా స్థానిక రైతులు, మహిళా రైతులకు ఈ పరిశ్రమలు ఎంతో ప్రయోజనకరంగా మారనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు, మహిళా సాధికారతకు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మహీధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ పాలకవర్గ సభ్యులు, సంస్థ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

ఆమనగల్లు లబ్ధిదారుకు రూ.42 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆర్థిక చేయూత

లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 20 : అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన నేహా తబస్సుమ్ (భర్త ఫరీద్)కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.42,000 విలువైన చెక్కును శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పసుపుల జంగయ్య, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు శివలింగం, కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా కలిసి లబ్ధిదారుకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, వారి కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదల వైద్య అవసరాలకు స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంటక్ అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు శీను నాయక్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 7వ రోజు

ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు,
కమ్యూనిటీ హాళ్లలో ప్రత్యేక శుభ్రత పనులు



సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శు క్రవారం 7వ రోజు పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు, కమ్యూనిటీ హాళ్లపై ప్రత్యేక దృష్టి సారించి శుభ్రత పనులు చేపట్టారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, ప్రజా వినియోగ కేంద్రాలు, కమ్యూనిటీ సదుపాయాల్లో పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు. ఆయా ప్రాంగణాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శుభ్రపరిచే, నిర్వహణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో మొత్తం 88 ప్రభుత్వ కార్యాలయాలు, 73 కమ్యూనిటీ హాళ్లు, 25 క్రీడా సముదాయాల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు. అదనంగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న, పరిసరాల పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్న 13 నిరుపయోగంగా పదిలివేయబడిన వాహనాలను తొలగించారు. తద్వారా చెత్త పేరుకుపోయే ప్రాంతాలను నివారించడంతో పాటు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా ప్రాంగణాలు, కమ్యూనిటీ హాళ్లలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం, చెత్త పేరుకుపోకుండా నివారించడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. సైబరాబాద్ పరిధిలో పరిశు భ్రతను నిరంతరం కొనసాగించేందుకు క్రమం తప్పకుండా పర్యవేక్షణ, సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి చర్యలు, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని సీఎంసీ పునరుద్ఘాటించింది. నగరాన్ని పరిశు భ్రంగా, ఆరోగ్యకరంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు పౌరులు, ప్రభుత్వ సంస్థలు, కమ్యూనిటీ సంఘాలు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని సీఎంసీ విజ్ఞప్తి చేసింది.

ఉప్పల్వాయిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం





కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలో శుక్రవారం రోజున ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గ్రామ సర్పంచ్ శివారాణి ప్రారంభించారు, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, తాసిల్దార్ ఉమలత మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని అన్నారు, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరు అర్హులు అని అన్నారు, ప్రతి ఒక్క లబ్ధిదారుడు అతని కుటుంబంలో ఒక నామిని ఎంపిక చేసుకోవాలని చెప్పారు, ఈ యొక్క పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఉన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు, కుటుంబం పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు, కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కలగకుండా భరోసా కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివారాని రాజేందర్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, తాసిల్దార్ ఉమలత, ఉప సర్పంచ్ పర్వారెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, ఏపిఎం పద్మావతి, డిటి స్వామి, ఆర్ ఐ నరేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ్, టీచర్ శ్రీనివాస్, జిపిఓ దశరథ్, సిసి అబ్బ లింగం, సి ఎ అనసూయ, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మొట్లగూడెం ప్రజలకు రూ.5 లక్షల బీమా భరోసా..
సర్పంచ్ పొడుగు పెంటయ్య చొరవ!

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో సంక్షేమ పథకాల అమలుకు కృషి..

ఈ నెల 23 నుంచి 25 వరకు నమోదు



కారేపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మొట్లగూడెం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పొడుగు పెంటయ్య కోరారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించే ఈ పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొడుగు పెంటయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల కుటుంబ భద్రతకు భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. నమోదు కోసం కుటుంబ సభ్యులందరి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, కుటుంబానికి సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్‌తో పాటు మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలని సూచించారు. నామినీగా ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది పేర్లను నమోదు చేసుకోవచ్చని, ఎవరి పేరు మీద బీమా నమోదు చేయబడుతుందో వారు తప్పనిసరిగా స్వయంగా హాజరై సంతకం చేయాలని వివరించారు. సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, మొట్లగూడెం గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరుకావాలని సర్పంచ్ పొడుగు పెంటయ్య విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

ఇందిరా మహిళా భీమా పథకంపై అవగాహన కార్యక్రమం

మియాపూర్ సర్కిల్ పరిధిలోని ఆరు వార్డుల్లో మహిళలకు నమోదు అవకాశం



CMC – SERILINGAMPALLY ZONE

nma Kutumba Jeevitha Bima Pathakam – Details (1 Location, 1 incharge & 1 Assistant/ computer operator per

S.No	Circle	Ward No.	Ward Name	Location	Ward Incharge/ Officer Name & Designation	Contact no.
1	Miyapur	236	Hafeezpet	Hafeezpet Ward Office	S Pratap , AEE	7331189194
2	Miyapur	237	Madeenaguda	Mahila Bhavan Shanthi Nagar	K Bikshapathi, AMC	9989930654
3	Miyapur	238	Chanda Nagar	Kalyana Mandapam Chandanagar	Dr. Srikanth Reddy, AMOH	8125218065
4	Miyapur	239	Deepthisri Nagar	Gowthami Nagar Ward Office	Dr.Geetha, Veterinary Officer	9063421331
5	Miyapur	240	Miyapur	DK Enclave Society Office	M Arun, AEE	9063816953
6	Miyapur	241	Maktha Mahabubpet	JP Nagar Society Office	S.Nikhil , AEE	8712013148

సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా భీమా పథకం ప్రయోజనాలను అందించాలనే లక్ష్యంతో సీఎంసీ మియాపూర్ సర్కిల్-48 పరిధిలో ప్రజా అవగాహన, నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సర్కిల్ పరిధిలోని మొత్తం ఆరు వార్డుల్లో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసి అర్హులైన మహిళలకు పథకంపై అవగాహన కల్పించడంతో పాటు నమోదు, ధృవీకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హఫీజ్‌పేట్ వార్డు-236 పరిధిలోని వార్డు కార్యాలయంలో, మదీనగూడ వార్డు-237 పరిధిలోని శాంతినగర్ మహిళా భవన్‌లో, చందానగర్ వార్డు-238 పరిధిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కళ్యాణ మండపంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే దీప్తిశ్రీ నగర్ వార్డు-239 పరిధిలోని గౌతమి నగర్ వార్డు కార్యాలయంలో, మియాపూర్ వార్డు-240 పరిధిలోని డి.కె.ఎన్‌క్లేవ్ సొసైటీ కార్యాలయంలో, మక్తా మహబూబ్‌పేట్ వార్డు-241 పరిధిలోని జె.పి.నగర్ సొసైటీ కార్యాలయంలో నమోదు కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకానికి అర్హత కలిగిన మహిళలు తమకు సంబంధించిన వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రానికి హాజరై నమోదు, ధృవీకరణ ప్రక్రియలో పాల్గొనాలని అధికారులు కోరుతున్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన మహిళలకు చేరువ చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొంటూ, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కార్తిక పూజలు,వనభోజనాలు





ఖమ్మం , నవంబర్,20: లోకల్ గైడ్: విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారి కార్యాలయం లో ఉసరి చెట్టు వద్ద కార్తిక పూజలు చేసినారు, అనంతరము ఉద్యోగులు ఆవరణలో ఏర్పాటు చేసిన వాతావరణంలో కార్తీక భోజనాలు చేసినారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక , సాంప్రదాయ శోభను సంతరించుకున్నది. ఆఫీస్ ఆవరణలో ఉన్న పచ్చని చెట్ల నీడన మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సూపరింట్ డింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి . శ్రీనివాసా చారి దంపతుల తో పూజ చేయించినారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు,టెక్నికల్ డి ఇ కిరణ్ కుమార్, సీనియర్ ఎకౌంట్స్ అధికారి జి శ్రీధర్ , విజిలెన్స్ డివిజనల్ ఇంజనీర్ టి. వెంకటేశ్వర్లు, అకౌంట్స్ రెవిన్యూ, అధికారి శ్రీధర్, నాగ మల్లేశ్వర రావు, ఖాదర్ బాబా, ఉమామహేశ్వరి, సీతారాం గోపాల్, రవికుమార్, ప్రసాద్, కిరీటా చారి, తాసిల్దార్ రమణి , మహిళలు పాల్గొన్నారు ,ఈ పూజా నిర్వహణలో రజిని ,మానస, ధాత్రి ,సౌజన్య, భవాని, లక్ష్మి, మౌలికలు ఆధ్వర్యము వహించినారు. కార్యక్రమము లో పలువురు అధికారులు ఇంజనీర్లు, అకౌంట్స్ ,ఆఫీసు స్టాపు పాల్గొన్నారు .

శాలిగౌరారం మండలంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సహకారం అందించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కోరారు. గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతుగా ఎంపీ నిధులు కేటాయిస్తానని, అలాగే జిల్లా కలెక్టర్ నిధుల నుండి, వివిజ రాంజీ నుండి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు.శుక్రవారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఎల్ నినో పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో సమావేశమయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శాలిగౌరారం మండలం ,తన సొంత మండలమని, మండల అభివృద్ధి లో భాగంగా మండల కాంప్లెక్స్ నిర్మాణం తో పాటు, మండల కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అలాగే అన్ని గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రహదారులు,ఇరిగేషన్,తాగునీరు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాల, అంగన్వాడి, తదితర పనులన్నింటినీ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని, అంతేకాక వివిజి రాంజీ కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టేందుకు అవకాశం ఉన్నందున, గ్రామాల అభివృద్ధికి వివిధ రకాల పనులను చేపట్టాలని, వాన నీటి సంరక్షణ పనులతో పాటు, ఇంకుడు గుంతలు, చిన్ననీటి వనరుల పనులు, ఆయా గ్రామాలలో మిగిలిపోయిన అంగన్వాడి కేంద్రాల పనులు, భవనాల నిర్మాణం, బీసీ కమ్యూనిటీ హాళ్ళు, కమ్యూనిటీ హాల్స్ పనులను చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు తన ఎంపీ నిధుల నుండి నిధులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే జిల్లా కలెక్టర్ నిధులు కేటాయించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ , శాలిగౌరారం లోని గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పనులు చేపట్టి పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి ,తహసిల్దార్ మాధవరావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

చౌటుప్పల్ శివారులో రోడ్డు ప్రమాదం - యువకుడు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 20(లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ శివారులోని ఎన్ హెచ్ - 65 జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున సుమారు 01:40 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హఫీజ్ పేట్, హైదరాబాద్ నివాసి ప్రేమ భార్య రవి, వయస్సు 42 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, వృత్తి కూలీ, స్వస్థలం లబాంగ్ కాలనీ, షాహ్ గంజ్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆమె భర్త రెండవ భార్య కుమారుడు రోహిత్ రవి రట్టే (19), తన బంధువు పవన్ రట్టేతో కలిసి ముంబై నుంచి విశాఖపట్నానికి ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లను బొలెరో వాహనం (ఎం హెచ్ 43 సి క్యూ 5489) లో తరలిస్తున్నారు. చౌటుప్పల్ దాటిన తర్వాత గంగోత్రి వాటర్ సర్వీసింగ్ సెంటర్ సమీపంలో విజయవాడ వైపు వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ ఆయిల్ ట్యాంకర్ (ఏ పి 29 టి ఏ 5451) డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ బొలెరో వాహనాన్ని వెనుక కుడివైపు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బొలెరో నడుపుతున్న రోహిత్ వాహనం నుంచి రోడ్డుపై పడిపోగా, ఆయిల్ ట్యాంకర్ అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనంలో ఉన్న పవన్ రట్టేకు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ కందాడ కృష్ణ (37), షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా నివాసిగా గుర్తించారు. ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

23న కరీంనగర్ కు నితిన్ నబీన్ రాక

లక్ష మందితో మహాపాదయాత్ర చేసేలా ఏర్పాట్లు
హాజరు కానున్న బీజేపీ జాతీయ
అధ్యక్షులు నితిన్ నబీన్
ఆరోజు మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ వైశ్యా
భవన్ నుండి మహా పాదయాత్ర షురూ.
నితిన్ నబీన్ తోపాటు మహాపాదయాత్రలో పాల్గొననున్న
కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎన్.రామచంద్రరావు,
సునీల్ బన్సల్, అభయ్ పాటిల్, రేఖాశర్మ
దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా అంగరంగ వైభవంగా
'మహా పాదయాత్ర'కు ఏర్పాట్లు షురూ
సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాల కుట్రలను
తిప్పికొట్టడమే లక్ష్యం
జన సమీకరణ, మహాపాదయాత్ర ఏర్పాట్లలో
నిమగ్నమైన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్
నియోజకవర్గ నేతలు
మహాపాదయాత్రను విజయవంతం చేయాలని
పిలుపునిచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు



కరీంనగర్ నవంబర్ 20 లోకల్ గైడ్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ గారు ఈనెల 23న కరీంనగర్ కు వస్తున్నారు. 'సర్' పేరిట రాజ్యాంగ సంస్థలపై ఇండీ కూటమి పేరుతో విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకత్వాన్ని పాతరేద్దాం" పేరిట కరీంనగర్ లో నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గొంటారు. అందులో భాగంగా ఈనెల 23న ఉదయం 11 గంటలకు నితిన్ నబీన్ హైదరాబాద్ కు వస్తారు. అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ 'హెలిప్యాడ్' వద్దకు చేరుకుంటారు. నేరుగా కరీంనగర్ వైశ్యా భవన్ వద్దకు వెళ్లి "మహా పాదయాత్ర"లో పాల్గొంటారు. కరీంనగర్ వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్, శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ దాకా "మహా పాదయాత్ర" కొనసాగనునుంది. నితిన్ నబీన్ తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర ఇంఛార్జీ సునీల్ బన్సల్, సహ ఇంఛార్జీలు రేఖా శర్మ, అభయ్ పాటిల్ తదితరులు ఈ మహా పాదయాత్రలో పాల్గొంటారు. ఈ మహా పాదయాత్రకు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులంతా హాజరై రాజ్యాంగ బద్ద సంస్థలపై ఇండీ కూటమి నేతలు చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా గళమెత్తాలని బీజేపీ తెలంగాణ శాఖ పక్షాన రామచంద్రరావు పిలుపునిచ్చారు.మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో "మహా పాదయాత్ర'ను సక్సెస్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా కనీసం లక్ష మందితో కరీంనగర్ లో "మహా పాదయాత్ర" చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో "మహా పాదయాత్ర" ఏర్పాట్లపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి క్రిష్ణారెడ్డి, సీనియర్ నేతలు కోమల ఆంజనేయులు, నల్లాల ఓదేలు, మోహన్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో బండి సంజయ్ ఈరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి దాదాపు లక్ష మంది మహాపాదయాత్రలో పాల్గొనే అవకాశముందని, ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని కోరారు. మారుమూల మండలం, గ్రామాల నుండి మొదలుకుని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ వరకు కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులంతా హాజరయ్యే అవకాశముందన్నారు. పోలింగ్ బూత్ కేంద్రాల నుండి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా మహా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. కరీంనగర్ కు తొలిసారి నితిన్ నబీన్ రాక, మహా పాదయాత్ర ఆవశ్యకతపై మీడియా, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాపాదయాత్ర నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ అంతటా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు నగరాన్ని కాషాయ మయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా "మహా పాదయాత్ర"ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'సర్' పై కాంగ్రెస్, ఇండీ కూటమి పేరుతో విపక్షాలు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘాన్ని నీరుగార్చే కుట్రలతో రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే నితిన్ నబీన్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న "మహా పాదయాత్ర" ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కనీసం లక్ష మంది ఈ యాత్రకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

పారిశుధ్య కార్మికురాలి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



సిఐటియు.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : నలగొండ నగరంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న చందుపట్ల రమణ పై చేసిన దాడిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి సలీంలి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికురాలు పై జరిగిన దాడిని ఖండిస్తూ సుభాష్ విగ్రహం నుండి మైసయ్య విగ్రహం, ప్రకాశం బజార్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, రాష్ట్రపతి రోడ్డు, మీదుగా పెదగడియారం, మున్సిపల్ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. మున్సిపల్ పార్క్ దగ్గర జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఉదయం ఐదు గంటలకే విధుల్లో చేరి ఇంటింటికి చెత్త సేకరణ చేస్తున్న క్రమంలో 45వ డివిజన్ ఆనంద్ నగర్ నివాసి బాలకృష్ణ అనే వ్యక్తి ఇసుక మట్టి మూట తెచ్చి ట్రాక్టర్ పై ఉన్న రమణ నువ్వు తీసుకోమని అనగా మా వాళ్లు వస్తున్నారు.ఆగండి అది బరువు ఉన్నది మోయలేము అని చెప్పడంతో జీతాలు తీసుకుంటున్నది ----అంటూ బూతులు తిడుతూ కులం పేరుతో తిడుతూ ఇంటిలోకి వెళ్లి కర్ర తీసుకొచ్చి కొట్టడం జరిగిందని అన్నారు. కొట్టిన బాలకృష్ణపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల పట్ల చిన్న చూపుతో ప్రజాప్రతినిధులు వ్యవహరించడం వలన ప్రజలలో చులకన భావన ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మలినాలు ఎత్తిపోసి చెత్తా చెదారం లేకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. దాడికి గురైన రమణమ్మకు ప్రైవేట్ లో వైద్యం చికిత్స చేయించాలని, నష్టపరిహారం చెల్లించాలని పూర్తిగా ఆరోగ్యంగా కోలుకొని విధులకు చేరేవరకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 21 22 23 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ ప్రాంతాలలో మున్సిపల్ కార్మికుల నిరసన ప్రదర్శనలు ఉంటాయని కార్మికుల పై దాడులకు పాల్పడితే తగిన శిక్షలు విధించే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ 90 శాతం మున్సిపాలిటీలో పరిశుద్ధ కార్మికులుగా దళితులు పేదలు పనిచేస్తున్నారని వారిని కులం పేరుతో దూషిస్తూ అవమానపరచడాన్ని కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు రమణమ్మ పై దాడి చేసిన బాలకృష్ణ మరియు అతని తల్లిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు కార్మికులారా రమణమ్మ ను పరామర్శించి ధైర్యం కల్పించాలని నిందితులను కఠినంగా శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అధికారులు ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ కెవిపిఎస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ గుండాల నరేష్ అద్దంకి నరసింహ బొల్లు రవీందర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పందుల లింగయ్య ,కృష్ణవేణి ,నాగుల కరుణ, కత్తుల పద్మ, రమేష్ ,లతీఫ్ ,ఎర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ పథకం ముసుగులోసాగర్ జలాల కొల్లగొడుతున్న ఎపి ప్రభుత్వం,

సహకరిస్తున్న కేంద్రం ప్రభుత్వం
అనుమతులు లేకుండానే పల్నాడు
వాటర్‌గ్రిడ్ నిర్మాణాలు.
8 నెలలుగా నీటి తరలింపునకు పనులు
జరుగుతున్నా చోద్యం చూస్తున్న ప్రభుత్వం
బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి
వీర్లపాలెంలో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని
తక్షణమే నిలిపివేయాలి :
నల్లగొండ జిల్లా సి పి ఐ కార్యదర్శి. ఏం. ఎల్. సి.
నెల్లికంటి సత్యం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పల్నాడు వాటర్‌గ్రిడ్ పేరుతో చేపడుతున్న నిర్మాణాలు తెలంగాణ నీటి హక్కులకు గొడ్డలిపెట్టుగా మారుతున్నాయనిసిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్ ఎల్ సి.నెల్లికంటి సత్యంబి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండా, రాష్ట్రానికి కనీస సమాచారం ఇవ్వకుండా సాగర్ జలాశయం నుంచి భారీగా నీటిని తరలించేలా నిర్మాణాలు చేపడుతున్నా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు.నల్లగొండలోని సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుం భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడారు. నాగార్జునసాగర్ కుడివైపు విజయపురి సౌత్ ప్రాంతం నుంచి జలజీవన్ పథకం పేరుతో పల్నాడు వాటర్‌గ్రిడ్ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా 50శాంతం నిధులతో సుమారు రూ.1,200 కోట్ల వ్యయంతో, 510 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో 200వ ఇన్‌టేక్ వెల్స్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.2025 నుంచే పనులు కొనసాగుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం,నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని నిలదీశారు.జలాశయంలో 492 అడుగుల స్థాయిలో బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని,తెలంగాణ అనుమతులు, పర్యవేక్షణ లేకుండా సాగర్ పరిధిలో ఇలాంటి పనులు ఎలా కొనసాగుతున్నాయని ప్రశ్నించారు.తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.నీటి తరలింపునకు సంబంధించిన పనులు ఎనిమిది నెలలుగా కొనసాగుతున్నా ప్రభుత్వానికి తెలియకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. క్షేత్రస్థాయి అధికారులు నిర్మాణాలను గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినా ప్రభుత్వ పెద్దలకు చేరలేదనే ప్రచారం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. సమాచారం తెలిసి కూడా చర్యలు తీసుకోలేదా అధికారుల మధ్య సమన్వయ లోపమా లేక ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టారా అన్నది ప్రభుత్వం, సంబంధించిన నీటిపారుదల శాఖ మంత్రి ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడుస్తున్నా కృష్ణా జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటాను కేంద్ర ప్రభుత్వం తేల్చకపోవడం దారుణమని నెల్లికంటి సత్యం మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగ వాటా 811 టీఎంసీలుగా పేర్కొంటూ ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని గుర్తుచేశారు. అయితే, కృష్ణా పరివాహక ప్రాంతం ఆధారంగా తెలంగాణకు 555 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర హక్కుల పరిరక్షణలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమవుతోందని విమర్శించారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) వద్ద రాష్ట్ర ప్రభుత్వం బలంగా వాదించి, అనుమతులు లేని నిర్మాణాలను నిలిపివేయాలని, సాగర్ ప్రాజెక్టుపై సమగ్ర పర్యవేక్షణ చేపట్టి రాష్ట్ర నీటి హక్కులు, ప్రాజెక్టు భద్రతను కాపాడాలని డిమాండ్ చేశారు.

వీర్లపాలెంలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామ్య విరుద్ధం

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో ఇథనాల్ పరిశ్రమకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి, పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని. సి. పి.ఐ. జిల్లా కార్యదర్శి,ఎమ్ ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు. గిరిజన, దళిత ప్రజలు నివసించే ప్రాంతాలకు సమీపంలో కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిదంగా దామరచర్ల మండలంలో యాదాద్రి విద్యుత్ ధర్మల్ ప్లాంట్ కృష్ణా నది పరివాహక ప్రాంతం పచ్చని పంటలు పండే భూముల కలిగిన . వీర్లపాలెంలో ప్రతిపాదించిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, పరిశ్రమ ఏర్పాటును పూర్తిగా విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి,లోడింగి శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బొలుగూరి నరసింహ,గురిజ రామచంద్రం,టి వెంకటేశ్వర్లు,పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి తదితరులు ఉన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రవీందర్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో
పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అర్హులైన కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని నల్లగొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం నల్లగొండ నగరపాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అవగాహన కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి భరోసా కల్పించడంలో ఈ పథకం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం పథకం వివరాలను తెలుసుకొని, నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రయోజనాలను పొందాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. నల్లగొండ నగరంలో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ నగరాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అఫ్రోజ్ అలీ మహమ్మద్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత డివిజన్ కార్పొరేటర్‌తో పాటు ఇతర కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, 32వ డివిజన్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నూతన పింఛన్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ



సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న నూతన చేయూత పింఛన్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ అన్నారు. మియాపూర్ సర్కిల్ పరిధిలో శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. పింఛన్లు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు ఆర్థిక సహాయం అందిస్తాయని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు నిజమైన అర్హులకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆయన అభినందనలు తెలియజేశారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ప్రజాప్రభుత్వ సంక్షేమ లక్ష్యమని పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశం విజయవంతం.




లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 20 : జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం లక్ష్యంగా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘటన సహాయ మంత్రి దశరథ్ పరశురాం పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గల్లీ, ప్రతి తండా, ప్రతి గ్రామంలో బీజేపీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు వల్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, జిల్లా జనరల్ సెక్రటరీ గడ్డం అశోక్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, మండల అధ్యక్షులు, మండల జనరల్ సెక్రటరీలు, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని పంటల ఎంపిక.

ఆయిల్‌పామ్ సాగు, సబ్సిడీలు, డ్రిప్ విధానంపై రైతులకు అవగాహణ.



లోకల్ గైడ్/బంట్వారం : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాలని, సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యానవన శాఖ ప్రతినిధి కమల సూచించారు. శుక్రవారం బంట్వారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఆమె రైతులకు పలు కీలక అంశాలపై వివరించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగు విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్లాంటేషన్ రాయితీలు, మార్కెటింగ్ సదుపాయాలపై అవగాహన కల్పించారు. మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్ విధానాలను అవలంబించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని, తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

రహస్య సమావేశాలతో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికా

పారదర్శకతకు పాతర.. బయటి వ్యక్తుల పెత్తనమేంటి?

మహదేవపూర్‌కు 20 ఇళ్లు ఏ మూలకూ సరిపోవు..

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

మంత్రి శ్రీధర్ బాబు తక్షణమే స్పందించి గ్రామ సభల ద్వారా ఎంపిక జరిపించాలి

బీఆర్ఎస్ పార్టీ మహదేవపూర్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షురాలు చిలుక సునీత డిమాండ్



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి), : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' పథకాన్ని కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి నిరుపేదకు అందిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతుంటే, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ మహదేవపూర్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షురాలు చిలుక సునీత అన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ.. పథకం అమలుపై నిరాధార ఆరోపణలు సరికాదంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారంటున్న కమిటీ సభ్యులు, అధికారులకు మహదేవపూర్ ప్రజల తరపున సూటి ప్రశ్నలు వేస్తున్నామన్నారు. నిబంధనల ప్రకారం కమిటీ సభ్యులు, అధికారులు నేరుగా కాలనీలకు, వాడలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నిరుపేదలను గుర్తించాలని, కానీ అవేమీ లేకుండా ప్రైవేటు, రహస్య ప్రదేశాల్లో కూర్చొని లబ్ధిదారుల జాబితాను ఎలా తయారు చేస్తారని ప్రశ్నించారు. కమిటీ సభ్యులతో పాటు అసలు మహదేవపూర్ గ్రామానికి ఏమాత్రం సంబంధం లేని బయటి వ్యక్తులు ఆ రహస్య సమావేశాల్లో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటో సంబంధిత అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అడుగుతున్న ఈ న్యాయమైన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ అసలు సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మహదేవపూర్ మండల కేంద్రం జనాభా పరంగా ఎంతో పెద్ద గ్రామమని, ఇక్కడ సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంత పెద్ద గ్రామానికి కేవలం 20 ఇళ్లు మాత్రమే కేటాయించడం అత్యంత బాధాకరమని, ఈ కేటాయింపు ఏ మూలకూ సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఈ విషయంపై తక్షణమే స్పందించి, ప్రత్యేక చొరవతో అర్హులైన నిరుపేదలందరికీ సరిపడా అదనపు ఇళ్లను మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. రహస్య సమావేశాల్లో తయారు చేసిన జాబితాలను తక్షణమే రద్దు చేయాలని, అధికారులు, కమిటీ సభ్యులు నేరుగా ప్రతి గడపకూ వెళ్లి అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల తుది ఎంపిక జరగాలని, లేనిపక్షంలో అర్హులైన పేదల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని చిలుక సునీత హెచ్చరించారు.

దళిత పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

ఎంఎస్పి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ.

ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు డిమాండ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో 45 వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దళిత మహిళ చందుపట్ల రమణ (45)పై దాడి చేసిన బాలకృష్ణ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎంఎస్పి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు డిమాండ్ చేశారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న చందుపట్ల రమణ చెత్త సేకరిస్తున్న సమయంలో ట్రాక్టర్‌పై నిలబడి చెత్తను అందుకునే క్రమంలో ఇనుకతో నిండిన బస్తాను పైకి ఎత్తలేకపోయింది. దీంతో ఆగ్రహానికి గురైన బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెను కులం పేరుతో, అసభ్య పదజాలంతో దూషిస్తూ సెంట్రింగ్ కర్రతో కాళ్లపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టాడు. పక్కనే ఉన్న ప్రజలు అడ్డుకున్నప్పటికీ వినకుండా తిరిగి దాడి చేసేందుకు ప్రయత్నించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం.రోజువారీ కూలీ పనిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఒక పేద దళిత మహిళపై ఇంతటి దాడికి పాల్పడటం హేయమైనచర్య. పారిశుద్ధ్య కార్మికులంటే చిన్నచూపు చూస్తూ, వారు ఏమీ చేయలేరనే అహంకారంతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాధితురాలిని ఉద్దేశించి అవమానకరమైన మాటలతో దూషించడంతో పాటు, నిందితుడి తల్లి కూడా దుర్భాషలాడినట్లు బాధితురాలు తెలిపిందన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడితో పాటు దూషణలకు పాల్పడిన వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. బాధితురాలికి తగిన న్యాయం చేయడంతో పాటు, ఆమెకు మెరుగైన వైద్యం, భద్రత కల్పించాలి. పారిశుద్ధ్య కార్మికులపై దాడులు పునరావృతం కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.నిందితులను తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిమాండ్ చేశారు.చర్లపల్లి లో వారి బంధువులు ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న చందుపట్ల రమణను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపి ఆమెకు తోడుగా ఎమ్మార్పీఎస్ నిలబడుతుందని సంఘీభావం తెలిపి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ నాయకులు బొజ్జ దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ మండల అధ్యక్షులు దున్న శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దీపంగి సందీప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు తలకొప్పుల రాజు మాదిగ, ఇస్రం కాశయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో పాటు సామాజిక స్పృహను చాటిన స్లేట్ విద్యార్థులు

రవీంద్రభారతిలో ఘనంగా స్లేట్ -- ది స్కూల్ హిమాయత్‌నగర్ 9వ వార్షికోత్సవం

త్రిశూలం అమరం పేర్లతో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

సుమారు 1,100 మంది విద్యార్థుల భాగస్వామ్యం






కుత్బుల్లాపూర్ నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) : విద్య అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలు, పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే కాదని, జీవితాన్ని అర్థం చేసుకుంటూ సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగడమే నిజమైన విద్య అని స్లేట్ -- ది స్కూల్ హిమాయత్‌నగర్ విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. పాఠశాల 9వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక అంశాలతో కూడిన నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల కోసం ఉదయం 'త్రిశూలం' పేరుతో, హైస్కూల్ విద్యార్థుల కోసం మధ్యాహ్నం 'అమరం' పేరుతో రెండు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 1,100 మంది విద్యార్థులు పాల్గొని తమలోని కళాత్మక ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించారు.ఉదయం నిర్వహించిన 'త్రిశూలం' కార్యక్రమంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పిల్లల పెరుగుదలపై చూపుతున్న ప్రభావం, విద్యలో వస్తున్న మార్పులు, తల్లిదండ్రుల బాధ్యతలు, మానవీయ విలువల ప్రాధాన్యత వంటి అంశాలను చిన్నారులు తమ ప్రదర్శనల ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు. సాఫ్ట్‌వేర్ విప్లవం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగం వరకు చోటుచేసుకున్న పరిణామాలు, డిజిటల్ పరికరాలపై పెరుగుతున్న ఆధారపడటం, కుటుంబ సంబంధాలు, వినియోగ సంస్కృతి, ఆర్థిక క్రమశిక్షణ వంటి సమకాలీన అంశాలను నృత్యాలు, నాటికల రూపంలో కళ్లకు కట్టారు.విద్యార్థుల్లో కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, భావోద్వేగ మేధస్సు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూనే మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని అందించింది. మధ్యాహ్నం హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'అమరం' కార్యక్రమం సమకాలీన సమాజంలోని సమస్యలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆలోచింపజేసింది. పరీక్షలు, ర్యాంకుల పేరుతో పిల్లలపై తల్లిదండ్రులు పెడుతున్న ఒత్తిడి, సంపద, హోదా కోసం పెరుగుతున్న పోటీ, ఓటీటీ, సోషల్ మీడియా ప్రభావం, మొబైల్ ఫోన్ వ్యసనం వంటి అంశాలను విద్యార్థులు నాటకీయ ప్రదర్శనలతో వివరించారు.అంతేకాకుండా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్‌లు, లోన్ యాప్‌ల వల్ల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక ఇబ్బందులను ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. అతివేగంగా వాహనాలు నడపడం, తోటివారి ఒత్తిడికి లోనై ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం, ఆధునిక సంబంధాల్లో పరస్పర గౌరవం, భావోద్వేగ పరిపక్వత అవసరాన్ని కూడా ప్రస్తావించారు.విజయవంతమైన జీవితానికి విద్యా, వృత్తిపరమైన అర్హతలతో పాటు భావోద్వేగ మేధస్సు, సామాజిక స్పృహ, బాధ్యతాయుత ప్రవర్తన కూడా అవసరమని విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, ఆర్థిక అవగాహన, కుటుంబ బంధాల విలువ, సాంకేతికత వినియోగంలో సంయమనం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యతనిచ్చారు.పాటలు, నృత్యాలు, నాటకీయ ప్రదర్శనలతో విద్యార్థులు ప్రేక్షకులను అలరించడమే కాకుండా సమాజంలోని వాస్తవ పరిస్థితులపై తల్లిదండ్రులు, విద్యార్థులు ఆలోచించేలా చేశారు. విద్యార్థుల్లోని బహుముఖ ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిని సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్లేట్ పాఠశాల అనుసరిస్తున్న 360 డిగ్రీల సమగ్ర విద్యా విధానానికి ఈ వార్షికోత్సవ వేడుకలు ప్రతిబింబంగా నిలిచాయి.మొత్తంగా స్లేట్ పాఠశాల 9వ వార్షికోత్సవం విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలవడమే కాకుండా, ఆధునిక విద్యలో మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, జీవన నైపుణ్యాల ప్రాధాన్యతను చాటిచెప్పిన కార్యక్రమంగా ఆకట్టుకుంది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రత్యేక అధికారులు నియామకం

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ: కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు శిబిరాలు



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందించేందుకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పథకం అమలును సమన్వయం చేసేందుకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ను జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించారు. అలాగే మంథని నియోజకవర్గానికి సబ్ కలెక్టర్ సౌరభ్ శర్మను, భూపాలపల్లి నియోజకవర్గానికి రెవెన్యూ డివిజనల్ అధికారి పి. హరికృష్ణను నియోజకవర్గ నోడల్ అధికారులుగా నియమించారు. జిల్లాలోని మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పథకం అమలును పర్యవేక్షించేందుకు మండల, మున్సిపల్ సమన్వయ అధికారులను, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు కోఆర్డినేటింగ్ అధికారులను నియమించారు. వీరు సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించి అర్హులైన కుటుంబాలందరినీ పథకంలో నమోదు చేయనున్నారు. ప్రతి శిబిరానికి క్యాంప్ ఇన్‌ఛార్జి, ప్రతి ఐదు శిబిరాలకు ఒక పర్యవేక్షక అధికారిని నియమించి, ప్రతి క్యాంపులో డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్ప్‌డెస్క్ ఇన్‌ఛార్జి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిబిరాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్, తాగునీరు, కూర్చునే సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుల్లో బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అసంపూర్తి దరఖాస్తులు, డేటా వ్యత్యాసాలు, పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. శిబిరాల్లో నమోదైన దరఖాస్తులు, ధృవీకరించిన వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, ఫిర్యాదులు, సిబ్బంది హాజరు తదితర అంశాలపై రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొరత, ఇతర ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, జిల్లా స్థాయి పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క అర్హమైన కుటుంబం కూడా పథకం ప్రయోజనానికి దూరం కాకుండా 100 శాతం నమోదు లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమితులైన అధికారులు తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ బాధ్యతలను తక్షణమే చేపట్టాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా జాప్యం జరిగినట్లయితే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ భవన సముదాయాలకు శంకుస్థాపన చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి..

మహీధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం



రంగారెడ్డి తలకొండపల్లి న్యూస్ : మండల పరిధిలోని దేవుని పడకల్ (వెంకటాపూర్) గ్రామంలో మహిదా రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమ భవన సముదాయాలకు త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుతో రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. స్థానిక రైతులకు, మహిళా రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో మహిదా రైతు ఉత్పత్తిదారుల సంస్థ పాలకవర్గ సభ్యులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



కడ్తాల్, నవంబర్ 20 లోకల్ గైడ్ : రంగారెడ్డి జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామానికి చెందిన భూషమోని జంగమ్మ (19/11/2026) సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 3000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూళ్ల సుధాకర్, వార్డు సభ్యులు ప్రమీల సత్యం గౌడ్, మహేశ్వరి నిరంజన్, సత్యనారాయణ, నాయకులు ముదిగొండ పరంజ్యోతి, ముదిగట్ల బాలయ్య, గూళ్ల శేఖర్, బాలనాగయ్య, బయ్య గౌరయ్య, భూషమోని చెన్నయ్య, భూషమోని రామస్వామి, తవిటి నిరంజన్, బయ్య వెంకటేష్, భూషమోని మల్లేష్, కొత్తూరు శేఖర్, కొత్తూరు చెన్నయ్య, మదిగట్ల భగవాన్, తుడుం శ్రీశైలం, హరీష్ తదితర గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతోనే భూసారం.. రైతులకు అధిక లాభాలు.

- బంట్వారం రైతు వేదికలో అవగాహన సదస్సు.

- పత్తి, కంది పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త డా. అపర్ణ.



లోకల్ గైడ్/బంట్వారం: సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు పెట్టుబడులు తగ్గించడంతో పాటు భూసారాన్ని పెంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త డా. అపర్ణ సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), పరిగి, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బంట్వారం రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పూర్వ అభ్యసనానికి గుర్తింపు (ఆర్పీఎల్) కార్యక్రమంలో భాగంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ ధ్రువీకరణ విధానాలు, వర్షాధార పంటల నిర్వహణపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా సూక్ష్మజీవులు ఉత్పత్తి చేసే బయోపాలిమర్ల ప్రాముఖ్యతను, అవి నేల సారాన్ని పెంపొందించడంలో పోషించే పాత్రను శాస్త్రవేత్త వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దీర్ఘకాలికంగా రైతులు మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైతుల పొలాలను సందర్శించి సాగులో ఉన్న పత్తి, కంది పంటలను పరిశీలించారు. పంటల ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసి, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్థవంతమైన యాజమాన్య పద్ధతులపై రైతులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు , పలువురు రైతులు పాల్గొన్నారు.

142వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 20 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా శుక్ర వారం నాటికి 142 వరోజుల కు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లయన్ శశికాంత్ స్పాన్సర్ చేశారు .అన్నదాన కార్య క్రమం సత్యనారాయ ణ స్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టా డ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం.

- అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో రాములు.

లోకల్ గైడ్/బంట్వారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం బంట్వారం మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీలో ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రాములు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా సమైక్య భవన పనులను ఎంపీడీవో రాములు పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలు: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నిరుద్యోగ యువత, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

1.20 కోట్లతో అదనపు అంతస్తు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి

ఘనంగా ముగిసిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : భూపాలపల్లి జిల్లా గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆలోచనా విధానం, సమాజంపై అవగాహన పెంపొందుతాయని పేర్కొన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంపై అదనపు అంతస్తు నిర్మాణానికి సుమారు రూ.కోటి నుంచి రూ.1.20 కోట్ల వరకు నిధులు సమకూర్చి డిజిటల్ లైబ్రరీ, ఆధునిక రీడింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. సీఎస్ఆర్ నిధులు, ఇతర మార్గాల ద్వారా భూపాలపల్లి గ్రంథాలయాన్ని ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని, గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రంథాలయ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కథలు, చరిత్ర, ఆర్థికశాస్త్రం, విజ్ఞానశాస్త్రం తదితర పుస్తకాలను చదవాలన్నారు. ప్రతిరోజూ కనీసం 20 నుంచి 30 నిమిషాలు పఠనానికి కేటాయించి, నెలకు ఒక పుస్తకమైనా పూర్తిచేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, రీల్స్‌తో విలువైన సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధనకు ప్రాధాన్యమివ్వాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాల జాబితా ఇస్తే వాటిని కొనుగోలు చేసి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. 26 గ్రామీణ రీడింగ్ రూమ్‌లకు నిధులు కేటాయించాలి: చైర్మన్ రాజాబాబు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు మాట్లాడుతూ, నవంబర్ 14 నుంచి వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయానికి 10 కంప్యూటర్ సిస్టమ్‌లు, పోటీ పరీక్షల పుస్తకాలు అందించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 12 గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో పక్కా గ్రంథాలయ భవనాల నిర్మాణంతో పాటు, అనుమతులు లభించిన 26 గ్రామీణ రీడింగ్ రూమ్‌ల ఏర్పాటుకు అవసరమైన నిధులు, పుస్తకాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు కురిమిళ్ల శ్రీనివాస్, శారద, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్) : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్లలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా లేదా సహజంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే రైతులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులకు వివిధ బీమా పథకాలు అమలులో ఉన్నాయని, ఆయా పథకాల పరిధిలోకి రాని కుటుంబాలకు సైతం బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సహా అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరున జీవిత బీమా నమోదు చేసుకోవచ్చనని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసినప్పుడు వారికి అందాల్సిన బీమా మొత్తంలో వాటాలను నిర్దిష్ట శాతాల్లో నమోదు చేయాలని తెలిపారు. మైనర్‌ను నామినీగా ఎంపిక చేసినప్పుడు సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో మండల స్థాయి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి ఉంటారని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అర్హులు బీమా చేయించుకునే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు కుటుంబ సభ్యులు, నామినీల వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నెల రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, రేషన్ కార్డు ఉన్నవారు తమకు అనుకూలమైన ప్రాంతంలో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ కార్యక్రమమని తెలిపారు. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు భార్యాపిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ పథకం అండగా నిలుస్తుందన్నారు. గతంలో తన బంధువుల కుటుంబం ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు బీమా ద్వారా ఆర్థిక భరోసా లభించిన విషయాన్ని గుర్తుచేశారు. బీమాపై ప్రజల్లో ఉన్న అపోహలు, సంకోచాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నందున రేషన్ కార్డు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మనం ఉన్నా లేకపోయినా మన కుటుంబ సభ్యులు గౌరవంగా, ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ బీమా నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. సాధారణంగా జీవిత బీమా కోసం ప్రజలు ప్రతి సంవత్సరం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, అయితే ఈ పథకం ద్వారా ప్రభుత్వం కుటుంబ యజమాని పేరున బీమా ప్రీమియం చెల్లించి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం విశేషమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు సమత వెంకట్ రెడ్డి, సోనియా, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, సీపీఓ సౌమ్య, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నియోజకవర్గం స్పెషల్ అధికారులు, ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా లబ్ధిదారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పెండింగ్ పనులపై దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.శుక్రవారం లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు గ్రామస్థులకు రీసర్వే ప్రాముఖ్యతను వివరించి,వారి సందేహాలను నివృత్తి చేశారు.రీసర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గ్రామస్థులు తమ పూర్తి సహకారం అందించాలని,తద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని,భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు.మండలంలోని లింగాపూర్ గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను తహసిల్దార్‌తో కలిసి పరిశీలించారు.సర్వేయర్,లైసెన్స్‌డ్ సర్వేయర్,సంబంధిత పట్టాదారుల సమక్షంలో సర్వే పురోగతిని సమీక్షించి,నిర్దేశిత గడువులోగా రీసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే,ఎల్ఏ మ్యుటేషన్,కోర్టు కేసులు,జిఓ 76,59,ఎస్ఐఆర్,భూభారతి,మీ సేవ పెండింగ్ సర్టిఫికెట్లు,వరి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఐకెపీ సిబ్బంది,తహసిల్దార్ సమన్వయంతో పనిచేస్తు కొనుగోళ్లను సజావుగా,సకాలంలో నిర్వహించాలని సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ రైస్ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసి,అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలు,విక్రయ ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు.బియ్యం నిల్వలు విక్రయాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని,ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం హాజీపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే,ఎల్ఏ మ్యుటేషన్,పెండింగ్ కోర్టు కేసులు,జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ పరిహారం,జిఓ 59,ఎస్ఐఆర్,భూ భారతి,మీ సేవ సర్టిఫికెట్ల పురోగతిని సమీక్షించారు.పెండింగ్ కోర్టు కేసులు,జాతీయ రహదారి భూసేకరణ పరిహారం చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ అంశాలలో సిసిఎల్ఎ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తు నిర్ణీత గడువులోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు.మండలంలోని నమ్నూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ పునఃసర్వే పనులను తహసీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,సర్వేయర్,లైసెన్స్‌డ్ సర్వేయర్,సంబంధిత పట్టాదారుల సమక్షంలో సర్వే పనుల పురోగతిని సమీక్షించారు.భూ పునఃసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని,నిర్ణీత గడువులోగా సర్వే పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.సర్వే నిర్వహణలో పారదర్శకత పాటిస్తు,పట్టాదారుల సమక్షంలో భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పనులు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాల తహసిల్దార్లు,సర్వేయర్లు,పంచాయతీ కార్యదర్శి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

సమాచార హక్కు అవగాహన సదస్సు...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించి,అవినీతి నిర్మూలనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని సున్నంబట్టి ఏరియా100ఫీట్ల రోడ్డు లయన్స్ భవన్‌లో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని 31సెక్షన్లపై సమగ్ర అవగాహన కల్పించారు.సమాచార హక్కు దరఖాస్తు ఎలా రాయాలి,అప్పీల్ ఎలా చేయాలి,అధికారులపై ఫిర్యాదు ఎలా చేయాలనే అంశాలను వివరించారు.ఈ సదస్సుకు మంచిర్యాల,కొమురం భీం ఆసిఫాబాద్,పెద్దపల్లి,జగిత్యాల జిల్లాలకు చెందిన సుమారు100మంది కార్యకర్తలు హాజరయ్యారు.అనంతరం మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించారు.జిల్లా అధ్యక్షుడిగా కాసర్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా బత్తుల సతీష్ కుమార్,లీగల్ సెల్ అధ్యక్షుడిగా అడ్వకేట్ సుంకరి భుజంగరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉప్పుల రామకిషన్,జిల్లా గౌరవ అధ్యక్షుడిగా చిందం మల్లేశ్‌లను సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి నియమించారు.మహిళా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హేమలత,డాక్టర్ ఎర్ర మాధవ కృష్ణారెడ్డి చేతుల మీదుగా నూతనంగా నియమితులైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ కాలువ ఆక్రమణపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మూడో వార్డు కౌన్సిలర్ కొరివి రజిత వినతి



మహబూబాబాద్ జిల్లా : మహబూబాబాద్ మున్సిపాలిటీ జమాండ్లపల్లి గ్రామంలో మున్నేరు వాగు బ్రిడ్జికి ఆనుకొని,జాతీయ రహదారి పక్కన వంట పొలాలకు వెళ్లే ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురవుతోందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్ కొరివి రజిత కోరారు.ఈ మేరకు నవంబర్ 18న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, మున్సిపల్ అనుమతులు లేకుండా సుమారు 14 ఎకరాల వ్యవసాయ భూమిలో ప్లాట్లుగా చేస్తున్నట్లు ఆరోపించారు. కాలువ ఆక్రమణ వల్ల వంట పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు.ఫిర్యాదులో పేర్కొన్న సర్వే నంబర్లు 321/2, 321/1, 315/6, 317/1, 318/1 లలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వినతిపత్రం కాపీని జిల్లా కలెక్టర్ కి కూడా పంపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొరివి రజిత మాట్లాడుతూ,తాను ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదని, ప్రభుత్వ ఆస్తిని కాపాడటమే తన ఉద్దేశమని, అధికారులు విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని కోరారు.

చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన కలెక్టర్



నారాయణపేట నవంబర్ 20: అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక నారా యణపేటలోని చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు ఈ సందర్భంగా చిల్డ్రన్ హోమ్‌లోని బాలికలు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వాటిలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచిన చిన్నారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. అదే విధంగా చిల్డ్రన్ హోమ్‌లోని చిన్నారులందరికీ కొత్త దుస్తులను బహూకరించి, వారిలో ఆనందోత్సా హాల ను నింపారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ చిన్నారు లతో ఆప్యాయంగా మాట్లా డి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పిల్లలు విద్యతో పాటు క్రీడలు, ఇత ర సాంస్కృతిక కార్యక్ర మాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్, డి . పి.ఆర్.ఓ.రషీద్ డీసీపీఓ కరిష్మా, తిరుపతయ్య, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల, శ్వేత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


కార్తీక దీపోత్సవం వేడుకలు పరిశీలన



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : ఈనెల 23న బెల్లంపల్లి పట్టణంలోని 2వ క్రీడా మైదానం ఆవరణలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.శుక్రవారం టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి కార్తీకదీపం వేడుకల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శైలిలో పలు సూచనలు చేసి వేడుకలను నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు నగేష్,సంఘం నాయకులు కోడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక చేయూత

రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత



మిడ్జిల్ నవంబర్ 20(లోకల్ గైడ్): మండల పరిధిలోని చౌటకుంట తాండ గ్రామపంచాయతీకి చెందిన గొల్లోనికుంట తాండలో జర్పుల అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చౌటకుంట తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ జటావత్ శ్రీలత లక్ష్మణ్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించి మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.సర్పంచ్ తరపున నాయకుల ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన సర్పంచ్‌కు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జైపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించి ఇప్పటివరకు అందిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు.ఈ పథకం ద్వారా కుటుంబంలోని18నుండి 59సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని,భీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి,నామిని వివరాలను తెలియపరిచి స్వయంగా అందించాలని తెలిపారు.కౌంటర్లు ఏర్పాటు చేసి,దరఖాస్తులు స్వీకరించి,ఆన్ లైన్ పోర్టల్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఈ పథకం ద్వారా కుటుంబానికి 5లక్షల జీవిత బీమా వర్తిస్తుందని,దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జైపూర్




గ్రామంలో ఇప్పటి వరకు 28ధరఖాస్తులు అందాయని తెలిపారు.మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఎస్సి వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి,త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.గ్రామంలో ఇప్పటివరకు 66దరఖాస్తులు అందాయని,వచ్చిన దరఖాస్తులను పూర్తి వివరాలతో జాగ్రత్తగా నమోదు చేయాలని,నామినీ వివరాలను లబ్ధిదారుల ఇష్టపూర్వక సమ్మతితోనే నమోదు చేయాలని సూచించారు.నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

జర్నలిస్టుల ధర్నాలో, ప్రొఫెసర్ ,ఎమ్మెల్సీ కోదండరాం.

టిడబ్ల్యూజెఎఫ్ , ఆధ్వర్యంలో ఇళ్ళస్థలాల సాధనకై జర్నలిస్టుల ధర్నా.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్) : జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు





పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని, గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని



మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, వి. రవికుమార్, ఎం. రవికుమార్,సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం,

మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు...

ఇందిరమ్మ కుటుంబ భీమా ప్రతి కుటుంబానికి ప్రయోజనం

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.శుక్రవారం దండేపల్లి మండలం మాకులపేట గ్రామ పంచాయతీలో పథకం నిర్వహణలో భాగంగా డేటా ఎంట్రీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి,షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చేతరాజుల దుర్గాప్రసాద్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్,మండల పంచాయతీ అధికారి విజయ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.పథకానికి సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియను పారదర్శకంగా,ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని,అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.ఈ పథకం ద్వారా కుటుంబానికి 5లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని,దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అనంతరం జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం శిబిరాన్ని



మండల ప్రత్యేక అధికారి జి శ్రీనివాస్ రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించి,పథకం అమలు తీరు పరిశీలించారు.గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు,ఆహార నాణ్యత,విద్యా బోధన తీరును పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,నెల్కి వెంకటాపూర్ పిఏసిఎస్ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్,క్షేత్ర సహాయకులు ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ పోలీసుల చేతికి బైక్ దొంగ..

ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

రూ.3 లక్షల విలువైన వాహనాల రికవరీ.. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడి గుర్తింపు

సైబరాబాద్, నవంబర్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మియాపూర్ మెట్రో రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నిందితుడిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ముత్యాల కళ్యాణ్ రాజ్ (19), తండ్రి నాగరాజు, విద్యార్థి. ఇతడు మెట్రో రైల్వే స్టేషన్ల పార్కింగ్ ప్రాంతాల్లో హ్యాండిల్ లాక్ వేయకుండా నిర్లక్ష్యంగా వదిలిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకునేవాడు. ముందుగా వాహనాలను పరిశీలించి, భద్రతా తాళాలు సరిగా లేని బైక్‌లను గుర్తించి చోరీలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో మియాపూర్ మెట్రో రైల్వే స్టేషన్ పరిసరాల్లో జరిగిన బైక్ చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పార్కింగ్ ప్రాంతంలోని నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడి నుంచి స్వాధీనం పంచనామా ద్వారా ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో యమహా ఎంటీ 15 (టీఎస్ 08 హెచ్‌టీ 7117), కేటీఎం డ్యూక్ (టీఎస్ 08 ఎఫ్‌జెడ్ 5672), సుజుకి యాక్సెస్ (టీఎస్ 07 జేడీ 5260), హోండా ప్యాషన్ (ఏపీ 28 సీ 7510), టీవీఎస్



జూపిటర్ (టీజీ 07 ఏఆర్ 0083) ఉన్నాయి. వీటికి సంబంధించి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి. నేర సంఖ్యలు 1645/2026, 1191/2026, 1477/2026, 1516/2026, 1626/2026. భారతీయ న్యాయ సంహితలోని 305(బి) సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. “పోలీసు అధికారులకు ప్రశంసలు.. వాహనదారులకు సూచనలు” కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, అదనపు డీసీపీ ఎం. సుదర్శన్, కేపీహెచ్‌బీ ఏసీపీ ఈ.రవికిరణ్ రెడ్డి మార్గదర్శకత్వంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, డీఐ, ఎస్ఐలు, సిబ్బంది సమన్వయంతో ఈ కేసును ఛేదించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఉన్నతాధికారులు తగిన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసిన ప్రతిసారీ హ్యాండిల్ లాక్ తప్పనిసరిగా వేయాలని, అదనపు భద్రత కోసం చక్రాల తాళాలు, డిస్క్ లాక్ లేదా గొలుసు తాళాలు ఉపయోగించాలని సూచించారు. గుర్తింపు పొందిన సురక్షిత పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను నిలిపి ఉంచాలని, పార్కింగ్ ప్రాంతాలు, నివాసాలు, వ్యాపార సముదాయాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వాహనాల తాళాలు, అదనపు తాళాలను నిర్లక్ష్యంగా వదిలేయవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, వాహనాలను తారుమారు చేస్తున్నట్లు గుర్తించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100, 112 అత్యవసర నంబర్లకు సమాచారం అందించాలని మియాపూర్ పోలీసులు కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెడ్డి

సాధారణ ప్రసవాలు పెంచాలి..

100 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి ఆదేశం

అత్యవసరమైతే తప్ప ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ సిజేరియన్లు చేయొద్దు



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :వికారాబాద్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సుధాకర్ లాల్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి హాజరయ్యారు. లక్ష్యాలను ఛేదించాలి.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటాచారి మాట్లాడుతూ.. పీహెచ్‌సీలలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించాలని వైద్యులకు సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సైతం అత్యవసర పరిస్థితుల్లో తప్ప సిజేరియన్లు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 100 శాతం సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు: డీఎంహెచ్ఓ అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ.. పీహెచ్‌సీల పనితీరును మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగైన వైద్య సేవలు అందించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

రూ.5 వేల గౌరవ వేతనం, రూ.300 కమిషన్ పెంపునకు వినతి



మిడ్జిల్ నవంబర్ 20(లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల ప్రతినిధులు రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన సివిల్ సప్లై కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగిరెడ్డి గారిని, సివిల్ సప్లై డిప్యూటీ కమిషనర్ మనోహర్ కుమార్ రాథోడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సైతం వేర్వేరుగా కలిసి డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం అందించడంతోపాటు క్వింటాలుకు రూ.300 కమిషన్ చెల్లించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా డీలర్లకు తగిన ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ పంపిణీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డీలర్లకు ప్రభుత్వం తగిన గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ షాపుల ద్వారా మరిన్ని నిత్యావసర సరుకులు పంపిణీ చేసే అవకాశం కల్పించాలని, డీలర్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. డీలర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ అన్వర్ పాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు నాగరాజు, చెన్నారెడ్డి, మండలాల రేషన్ డీలర్లు నరేందర్ గౌడ్, శ్రీనివాస్, గుప్తా, మార్కండేయ గౌడ్, రామాచారి, తుల్జా నాయక్, శ్రీనివాసులు, కె. కృష్ణమూర్తి, ఎన్నం మాణిక్యం గుప్తా, సంజీవరెడ్డి, కె. శ్రీదేవి, పాండు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు...

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని,పాఠకులు,విద్యార్థులు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు ప్రయోజనకరంగా ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి రిటైర్డ్ గ్రంథాలయ అధికారి రాజేంద్రప్రసాద్,గ్రంథాలయ కార్యదర్శి వి అర్జున్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల జీవితంలో విద్య,పఠనానికి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు.ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని,గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.గ్రంథాలయాలు వివిధ అంశాలపై జ్ఞానాన్ని అందించే విజ్ఞాన కేంద్రాలని,విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.యువత,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియనంయ్ ఎస్ మురళి,ఎస్ రామారావు,వి గోపయ్య,ఎం రాజు,సిహెచ్ అనిల్,సహాయకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలు...

ఉన్నత స్థితికి ఎదగాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరం

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్ నవంబర్ 20 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, తెలంగాణ వ్యవస్థక అధ్యక్షులు ముదిగంటి సుధాకర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కె. శశిజా దేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలని, పుస్తకాలు మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే గొప్ప మార్గదర్శకాలని అన్నారు. పెద్దలు చెప్పినట్లుగా “చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో” అనే మాట పుస్తక పఠనం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా మనిషిలోని అజ్ఞానం తొలగిపోయి విజ్ఞానం పెంపొందుతుందని, అజ్ఞానంతోనే మనిషి మోసపోతాడని, విజ్ఞానవంతుడు ఎప్పుడూ సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతాడని పేర్కొన్నారు. దొంగలు దోచుకోలేని సంపద విజ్ఞానమని, ఇతరులకు పంచిన కొద్దీ మరింత పెరిగేది జ్ఞానమని వివరించారు. ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగాలంటే నిరంతర పుస్తక పఠనం ఎంతో అవసరమని, నేడు సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న మేధావులు, ప్రముఖులందరూ ఏదో ఒక దశలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్నవారేనని అన్నారు. ఎచీ+హా జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు టీవీలు, సినిమాలతో విలువైన సమయాన్ని వృథా చేయకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించుకుంటూ మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఓ పీడీగా బి. నర్సింగరావు బాధ్యతల స్వీకరణ

జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పీడీ



లోకల్ గైడ్ / వికారాబాద్ జిల్లా: జోగులాంబ గద్వాల జిల్లా నుంచి బదిలీపై వచ్చిన బి. నర్సింగరావు వికారాబాద్ జిల్లా డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా నూతన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు మొక్కను అందజేసి సాదరంగా అభివాదం తెలిపారు. నూతన బాధ్యతల స్వీకరణ వివరాలను ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా బి. నర్సింగరావు మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాల సాధనకు, జిల్లాలో సంబంధిత శాఖ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. నర్సింగరావుకు జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాస్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా జర్పుల భాస్కర్ నాయక్

మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత



మిడ్జిల్ నవంబర్ 20(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని చౌటకుంట తాండ గ్రామపంచాయతీ గొల్లోనికుంట తాండకు చెందిన జర్పుల అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజాసేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించి మృతురాలి కుటుంబానికి అండగా నిలిచారు. తన వంతు సహాయంగా నాయకుల ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా భాస్కర్ నాయక్ తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయంఅందించేందుకు ఎల్లప్పుడూముందుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలగ్రామపంచాయతీ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

“నారాయణ పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాల పంట”

ఖమ్మం: లోకల్ గైడ్:5వ జాతీయ స్థాయి : ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 10 పతకాలు సాధించారు. 2026 నవంబర్ 15న హన్మకొండ జిల్లా కాజీపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ అక్షర హైస్కూల్‌లో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు: పి. అక్షిత్, ఎం. దేవాన్ష్ రామ్, బి దయాన అద్వైత సిల్వర్ మోడల్ సాధించినవారు. జైత్ర యాదవ్, రిషిత, జయదేవ్, సత్య సందేశ్, కార్తికేయ, నరేన్ చౌదరి, సాయి సుదీక్ష. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను ఏజీఎం. రాంకీ, ఆర్.ఐ క్రాంతి కుమార్ అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. విద్యార్థులు విజయంపై కరాటే కోచ్ ఉపేందర్ మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఉసిరికాయలపల్లిలో పేదల సొంతింటి కలకు శ్రీకారం!

సర్పంచ్ వరలక్ష్మీ రాజు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అర్హులకు ప్రభుత్వ పథకం అందేలా చర్యలు



కారేపల్లి, నవంబర్ 20 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు సర్పంచ్ వరలక్ష్మీ రాజు చేతుల మీదుగా గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక ఆశాకిరణంగా నిలుస్తోంది. ఇళ్ల పట్టాలు అందుకోవడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టితో గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి జరుగుతోంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ వరలక్ష్మీ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వారికి భరోసానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత భీమా పథకంతో ఎంతో మేలు

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.

పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.

పడకల్ గ్రామాన్ని ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

ఇందిరమ్మ జీవిత భీమా పథకాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



తలకొండపల్లి, (లోకల్ గైడ్): పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత పథకం ఎంతో మేలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు ఇందిరమ్మ కుటుంబ కింద జీవిత బీమా పథకాన్ని శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా ప్రారంభించారు. మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తలకొండపల్లి మండలంలో పడకల్ గ్రామాన్ని ఎంపిక చేయడం గ్రామస్తులకు ఎంతో గర్వకారణమని గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు జీవిత బీమా ఎంతో భరోసానిస్తుందని అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా, కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా నిలదొక్కుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి కుటుంబం బీమా పరిధిలోకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పడకల్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే మండలంలోని అన్ని గ్రామాలకు, తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని విస్తరిస్తామని ఆయన స్పష్టం చేశారు.గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరి లబ్ధి పొందాలని, ఎవరూ మిగిలిపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. బీమా పథకం గురించి గ్రామంలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ అంకం రాజు డిఎల్పిఓ సాంబిరెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ, డిటి రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ చాంప్లా నాయక్, ఉప సర్పంచ్ రాఘవేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, తలకొండపల్లి మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డిఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి మాజీ డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి అఎంసీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్లు వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే: కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 20 (లోకల్ గైడ్) : భువనగిరి పట్టణంలోని 18, 35, 6, 7 వార్డులకు సంబంధించి నెహ్రూ కెన్నెడీ పార్కు లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తు ప్రక్రియ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై పథకాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. వార మాట్లాడుతూ... పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఈ బీమా పథక ఆదుకుంటుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవాలని, ఎవరూ మిస్ కాకూడదని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూభువనగిరి పట్టణంలోని ప్రతి వార్డులో అర్హులందరికీ ఈ బీమా పథకం అందేలా చూస్తామని అన్నారు. వార్డుల వారీగా సర్వే చేసి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు చేయిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, పి సి సి డెలిగేట్ తంగాళ్ళపల్లి రవి కుమార్, పాలకుర్తి అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతాం శెట్టి మంజుల, 18, 35, 6, 7 వార్డుల కౌన్సిలర్లు, పాశం అమర్, కుక్కదుగు పద్మావతి, తాహిరా బబ్లు, కోఆప్షన్ మెంబర్లు, మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\